నేటి నిజం

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుభాకాంక్షలు

హైదరాబాద్ , ఆగష్టు 28: రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ గా నియమితులైన ప్రొఫెసర్ లింబాద్రి.. రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రికి మంత్రి ప్రశాంత్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా విద్యావ్యవస్థ పటిష్టతకు కృషి చేయాలని మంత్రి వేముల సూచించారు.

హైదరాబాద్ ఆదివారం 29-8-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 23 పేజీలు:4 వెల: రూ.1/-

అమెరికా ప్రతీకార చర్య..

ఆఫ్ఘన్‌లోని ఐసిస్ స్థావరాలపై బాంబుల వర్షం

కాబూల్, ఆగష్టు 28: విమానాశ్రయం వద్ద ఐసిస్-కే జరిపిన జరిగిన వరుస బాంబు పేలుళ్లకు అమెరికా ప్రతీకారం తీర్చుకుంటోంది. అఫ్గానిస్థాన్‌లోని ఐసిస్ స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లతో దాడులుచేసింది. నాంగ్‌హార్ ప్రావిన్స్‌లో అమెరికా వాయుసేన ఈ మానవ రహిత వాయు దాడులకు దిగింది. తాము అనుకున్న లక్ష్యాన్ని ఛేదించినట్టు అమెరికా సెంట్రల్ కమాండ్ అధికార ప్రతినిధి కెప్టెన్ విలియం అర్బన్ తెలిపారు. ఈ దాడుల్లో పౌరులకు ఎలాంటి హానీ జరగలేదని పేర్కొన్నారు.

ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్ విమానాశ్రయం వద్ద గురువారం(ఆగస్ట్ 26) జరిగిన వరుస బాంబు పేలుళ్ల ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య 200 వరకు చేరుకుంది. వీరిలో 13 మంది అమెరికా సైనికులు కూడా ఉన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటాడి చంపుతామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం 48 గంటల్లోనే ఐసిస్ స్థవరాలపై అమెరికా సైన్యం ఈ దాడులకు పాల్పడడం గమనార్హం.

కాబూల్‌లో మరిన్ని దాడులు జరిగే అవకాశం

కాబూల్, ఆగష్టు 28:కాబూల్ విమానాశ్రయం వద్ద మరిన్ని దాడులు జరిగే ప్రమాదం ఉందని అమెరికా హెచ్చరించింది. బదులు తీర్చుకుంటామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రతిజ్ఞ చేసిన 24 గంటల్లోనే పెంటగాన్ డ్రోన్‌లతో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో పేలుళ్ల సూత్రధారి హతమైనట్టు అమెరికా అంటోంది. ఈ నేపథ్యంలోనే విమానాశ్రయానికి దాడులు ముప్పు మరింత అధికంగా ఉంటుందని కాబూల్‌లోని అమెరికా ఎంబసీ హెచ్చరిక జారీ చేసింది.

విమానాశ్రయం గేట్ల వద్ద ఉన్న అమెరికా పౌరులంతా అక్కడ్నుంచి వెంటనే వెళ్లిపోవాలని సూచించింది. కాగా తాము అన్నింటికీ సిద్ధంగానే ఉన్నామని, ప్రమాదాలన్నింటినీ బేరీజు వేస్తున్నామని, అనుక్షణం అప్రమత్తంగా ఉన్నామని పెంటగాన్ అధికార ప్రతినిధి జాన్ కిర్బీ చెప్పారు. తరలింపులకు ఇంకా మూడు రోజుల సమయమే ఉన్నందున.. ఇకపై నిర్వహించబోయే తరలింపులు అత్యంత ప్రమాదకరమైనవని శ్వేత సౌధం ప్రకటన విడుదల చేసింది. మరోవైపు ఇస్లామిక్ స్టేట్‌తో తాలిబన్లకు ఎలాంటి సంబంధం లేదని అమెరికా స్పష్టం చేసింది.

వ్యాక్సినేషన్‌తోనే మహమ్మారి నుంచి బయటపడతాం : ఎయిమ్స్ డాక్టర్

న్యూఢిల్లీ, ఆగష్టు 28: దేశంలో ప్రతి ఒక్కరికీ వ్యాక్సినేషన్ పూర్తయితేనే భారత్ కరోనా వైరస్ నుంచి బయటపడుతుందని అప్పటివరకూ మనం విశ్రమించరాదని ఎయిమ్స్ వైద్య విభాగాధిపతి డాక్టర్ నవనీత్ విగ్ స్పష్టం చేశారు. శుక్రవారం దేశవ్యాప్తంగా కోటికిపైగా వ్యాక్సిన్లు వేయడం కీలక ఘట్టమని వ్యాఖ్యానించారు. ఇది అరుదైన ఘనతేనని, రాబోయే రోజుల్లో వ్యాక్సినేషన్ మరింత ముమ్మరంగా సాగుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

కొవిడ్-19ను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించడం, వ్యాక్సిన్ రెండు డోసులు తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. మనం మాస్కులు ధరించి, అందరికీ వ్యాక్సిన్ లభించేలా చేయడం ద్వారానే మహమ్మారిని అడ్డుకొగలమని అన్నారు. మరోవైపు శుక్రవారం ఒక్కరోజులో వ్యాక్సినేషన్ కార్యక్రమం కోటి మార్క్‌ను దాటడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. రికార్డు వ్యాక్సినేషన్ నెంబర్స్..కోటికి పైగా వ్యాక్సిన్లను అందించడం అరుదైన ఫీట్ అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

విద్యాసంస్థల ప్రారంభానికి ఇదే సరైన సమయం : మంత్రి సబితా

హైదరాబాద్ , ఆగష్టు 28: విద్యాసంస్థల ప్రారంభానికి ఇదే సరైన సమయమని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని అన్ని విధాలుగా ఆలోచించి.. పాఠశాలల పునః ప్రారంభంపై సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు. శనివారం ఆమె బషీర్‌బాగ్‌లోని గన్ ఫౌండ్రీ డివిజన్‌లోని మహబూబియా బాలికల పాఠశాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి ఒమర్ జలీల్, పాఠశాల విద్యా కమిషనర్ దేవసేనతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించి, విద్యార్థుల.. ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ నెల 26 నుంచే ఉపాధ్యాయులు రావాలని ఆదేశించినట్లు చెప్పారు. ఒకటో తేదీ వరకు పాఠశాలల్లో అన్ని రకాల నడుపాయాలు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలను యుద్ధ పాత్రిపదికన సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అన్ని చోట్లా ప్రజాప్రతినిధులు చొరవ చూపుతున్నారని, ఇదే స్ఫూర్తి ముందు కొనసాగాలన్నారు. సీఎం కేసీఆర్ మంత్రుల నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆదేశించారని చెప్పారు.

పంచాయతీల పరిధిలో సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయిలో ఎంపీపీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీల్లో చైర్మన్, కౌన్సిలర్లు, కార్పొరేషన్లలో మేయర్, కార్పొరేటర్లు పాఠశాలలను సందర్శించి, వసతులు ఇతరత్రా ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. పాఠశాలలకు వచ్చే విద్యార్థులను ఉపాధ్యాయులు నిశితంగా గమనించాలని, జ్వరం ఇతర లక్షణాలు ఉంటే దగ్గర లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేయించాలని ఆదేశించారు. వైరల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా శానిటైజేషన్ పనులను పరిశీలించి మంత్రి పలు సూచనలు చేశారు. అన్ని రకాల కొవిడ్ జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, విద్యుత్, సదుపాయాలపై ఆరా తీశారు.

మరుగుదొడ్లను పరిశీలించి, క్లినింగ్‌పై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి.. పచ్చదనం, పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రైవేటు పాఠశాలలు ట్రాన్స్‌పోర్ట్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని, బస్‌లను శానిటైజేషన్ చేయించాలన్నారు. చాలా రోజుల తర్వాత పాఠశాలలు పునః ప్రారంభం అవుతుండడంతో ఒకటో తేదీ నుంచి పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు వాతావరణం అలవాటు పడేలా చూసే బాధ్యత ఉపాధ్యాయులదేనని స్పష్టం చేశారు.

ఒక్క రోజే కోటి డోసులు : డబ్ల్యూహెచ్ఓ అభినందన

న్యూఢిల్లీ, ఆగష్టు 28: భారతదేశంలో కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియ చురుకుగా సాగుతున్నది. యుద్ధప్రాతిపదికన వ్యాక్సినేషన్ చేపడుతుండగా.. శుక్రవారం ఒక్క రోజులోనే కోటి డోసులు వేశారు. దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) చీఫ్ సైంటిస్ట్ సౌమ్యాస్వామినాథన్ భారతదేశానికి అభినందనలు తెలిపారు. భారత్‌లో ఇప్పటి వరకు 60.4 కోట్ల మందికి వ్యాక్సిన్ ఇవ్వగా, 13.6 కోట్ల మంది రెండు డోసులు తీసుకున్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. ఇలా ఉండగా, కరోనా మార్గదర్శకాలను వచ్చే నెల 30 వరకు కేంద్రం పొడగిస్తూ నిర్ణయం తీసుకున్నది.

భారత్‌లో ఒక్క రోజులోనే కోటి మందికి వ్యాక్సిన్లు ఇవ్వడం పట్ల సౌమ్యాస్వామినాథన్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విట్టర్‌లో ఆమె భారతదేశం ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. 'వయోజన జనాభాలో 50 శాతం మందికి భారతదేశం టీకా (కనీసం ఒక మోతాదు) ఇచ్చింది. ఇప్పటివరకు మొత్తం 62 కోట్ల డోస్‌లు ఇచ్చారు. అందులో శుక్రవారం కోటి డోస్‌లు ఇవ్వడం నిజంగా అభినందనీయం. ఈ ప్రచారంలో పాల్గొన్న వెయ్యి మందికి పైగా కార్యకర్తలకు అభినందనలు. వ్యాక్సిన్‌తో కరోనా నుంచి ప్రజారోగ్యం, నివారణ పద్ధతులను అనుసరించడం ద్వారా మనమందరం సురక్షితంగా ఉందాం' అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. పూర్తి టీకాల లక్ష్యాన్ని సాధించడానికి భారతదేశానికి డిసెంబర్ 31 లోపు ప్రతిరోజూ 1 కోటి వ్యాక్సిన్ మోతాదులను ఇంజెక్ట్ చేయాలని టీకాపై నేషనల్ టెక్నికల్ అడ్వైజరీ గ్రూప్ అధిపతి డాక్టర్ ఎన్‌కె అరోరా తెలిపారు.

దేశానికి ఇది పెద్ద విజయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 'టీకా రికార్డు సృష్టించబడింది. ఒక కోటి మార్కును దాటడం పెద్ద విజయం. టీకా వేసిన వారందరికీ, టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ అభినందనలు' అని మోదీ ట్విట్టర్ ద్వారా తెలిపారు.

గణేష్ ఉత్సవాల నిర్వహణపై రాష్ట్ర మంత్రుల ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్: గణేష్ ఉత్సవాల నిర్వహణపై రాష్ట్ర మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ సోమేష్ కుమార్, డీజీపీ మహేందర్‌రెడ్డి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ, ఉత్సవాలు సజావుగా సాగేందుకు అనుసరించాల్సిన వ్యూహం, తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై ఈ సమావేశంలో మంత్రులు, అధికారులు చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో అన్ని మతాల పండుగలను ప్రజలు కలిసిమెలిసి జరుపుకుంటున్నారని చెప్పారు. ప్రజలు, ప్రజాప్రతినిదులు , అధికారులు, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ, మండపాల నిర్వాహకులు ఇలా అందరూ శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు జరిగేలా సహకరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేస్తామన్నారు. ఇండ్లలో కూడా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పూజలు జరుపుకోవాలని సూచించారు.

కృష్ణా జలాలు ఏపీ వాడకుండా చూడండి: కేఆర్ఎంబీకి తెలంగాణ విజ్ఞప్తి

హైదరాబాద్ , ఆగష్టు 28:కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్‌కు తెలంగాణ శనివారం మరో లేఖ రాసింది. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం శ్రీశైలం జల విద్యుత్ కేంద్రమేనని స్పష్టం చేసింది. హంద్రీనీవా నుంచి కృష్ణా జలాలు ఏపీ వాడకుండా చూడాలని విజ్ఞప్తి చేసింది. కృష్ణా నది నుంచి బేసిన్ ఆవలకు నీటి మళ్లింపును ట్రిబ్యునల్ అనుమతించలేదని తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ లేఖలో పేర్కొన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు నుంచి బేసిన్ ఆవలికి నీటి తరలింపుతో బేసిన్‌లో తెలంగాణ ప్రాజెక్టులు నష్టపోతాయన్నారు. నది ఒడ్డున ఉన్న తెలంగాణ ప్రాంతాలను కాదని.. 700 కిలోమీటర్ల దూరంలో నీటిని తరలించడం అన్యాయమని తెలిపారు.బ్రిజేష్ ట్రిబ్యునల్ తుంగభద్ర హై లెవెల్ కెనాల్ తదితర ప్రాజెక్టులకు బేసిన్ ఆవలికి మళ్లిస్తాయని.. కాబట్టి కేటాయింపులు చేయడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం హెచ్ఎన్ ప్రాజెక్టు ద్వారా టీబీహెచ్‌సీఎల్ ప్రాజెక్టు కంటే ఆవలకు తీసుకుని వెళ్లడం ట్రిబ్యునల్ తీర్పుకు వ్యతిరేకమన్నారు. మిగులజలాలపై బేసిన్ ఆవలకు తీసుకెళ్లే హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఉంటే.. ఇప్పుడు హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టును 3,850 క్యూసెక్కుల నుంచి 6,300 క్యూసెక్కులకు పెంచడం అక్రమమని కేఆర్?ఎంబీకి రాసిన లేఖలో ఈఎన్?సీ స్పష్టం చేశారు.

పాత, కొత్త నగరం అనే తేడా లేకుండా అభివృద్ధి : మంత్రి కేటీఆర్

హైదరాబాద్ , ఆగష్టు 28:ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని రంగాల్లో బహుముఖమైన అభివృద్ధి జరుగుతోందని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. పాత, కొత్త నగరం అనే తేడా లేకుండా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. మలక్‌పేట నియోజక వర్గంలోని పిల్లిగుడిసెలు బస్తీలో నూతనంగా నిర్మించిన 288 డబుల్ బెడ్రూం ఇండ్లను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగిస్తూ.. డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో ఆయా ప్రతిపాదనలతో స్థానిక ఎమ్మెల్యే బలాల ఎన్నోసార్లు సీఎం కేసీఆర్‌ను కలిసి విన్నవించారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, రహదారుల విస్తరణ, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వీటన్నింటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. జంగమెట్, బండ్లగూడ, ఫారూఖ్‌నగర్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసి పేద ప్రజలకు అందజేస్తామన్నారు. పిల్లిగుడిసెల బస్తీలో ఒకప్పుడు మంచినీళ్ల గోస ఉండేది. డ్రైనేజీ సరిగా లేక ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఆ ఇబ్బందులు లేవు అని కేటీఆర్ స్పష్టం చేశారు.ఈ చౌరస్తాలో ఒక వేళ ప్రయివేటు బిల్డర్ ఇల్లు కట్టి ఉంటే.. ఒక్కో ఇల్లు రూ. 50 నుంచి రూ. 60 లక్షల వరకు ఖరీదు చేసి ఉండేవి. కానీ సీఎం కేసీఆర్ నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో ఉచితంగా ఇండ్లు కట్టించి ఇస్తున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా.. పనులు చేస్తున్నాం. ఇది ఇల్లు కాదు.. పేద వాడి ఆత్మగౌరవానికి ప్రతీక. సర్వహంగులతో ఈ ఇండ్లను నిర్మించాం. 19 షాపులను ఏర్పాటు చేశాం అని కేటీఆర్ తెలిపారు.

చంచల్‌గూడ జైలు తరలింపు అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా..

చంచల్‌గూడ జైలును ఇక్కడి నుంచి తరలించాలని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ఓవైసీ విజ్ఞప్తి చేశారు అని కేటీఆర్ తెలిపారు. 34 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చంచల్‌గూడ జైలును తరలించి.. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇండ్లు కానీ, ఐటీ పార్కు కానీ, విద్యాసంస్థలు కానీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అభివృద్ధి విషయంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కిపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఉస్మానియా ఆస్పత్రికి కొత్త బిల్డింగ్ కట్టాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. 70 ఏండ్లలో గాంధీ, ఉస్మానియా, నిమ్స్ మాత్రమే కట్టారు. కానీ కేసీఆర్ సీఎం అయిన తర్వాత ఆస్పత్రులను బలోపేతం చేశామన్నారు. నగరంలో నాలుగు టిమ్స్ ను నిర్మించబోతున్నారు. గచ్చిబౌలిలో టిమ్స్‌ను ఏర్పాటు చేశారు. సనత్ నగర్, అల్వాల్, గడ్డి అన్నారంలో మరో మూడు టిమ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మూడింటికి త్వరలోనే శంకుస్థాపన చేసి.. రాబోయే రెండు, మూడేండ్లలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఉస్మానియా ఆస్పత్రి శిథిలావస్థలో ఉన్న విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తాం అని కేటీఆర్ తెలిపారు.

హైదాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం

హైదరాబాద్ , ఆగష్టు 28: రాజధాని హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. శనివారం ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమై ఉన్నది. మధ్యాహ్నం నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఉస్మాన్‌సాగర్, నానక్‌రామ్ గూడలో భారీగా వర్షం కురిసింది. ఖైరదాబాద్, నాంపల్లి, అమీర్‌పేట్, కూకట్‌పల్లిలో స్వల్పంగా వాన పడింది. అదేవిధంగా ఇవాళ ఉదయం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురిసింది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్‌లో 7.5 సెంటీమీటర్లు, జోగులాంబ గద్వాల జిల్లా మల్లాపురంలో 5.5 సెంటీమీటర్లు, నల్లగొండ జిల్లా వెలుగుపల్లిలో 5 సెంటీమీటర్లు, తుంగతుర్తిలో 5 సెం.మీ., గద్వాల జిల్లా గట్టులో 4 సెం.మీ., ఖమ్మం జిల్లా తల్లడలో 4 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయింది.

చరిత్రలో నేటినిజం

తెలుగు భాషాభిమాన - ధ్రువతారా! నాంధ్రకు
త్రిలోకాధికమైన యట్టి పలుకులుకలలో
గానము చేసిన ఘనుడవని
పూనితిరో నిరుపమాన మూర్తీ! గొలుతునే !!

(ఆగష్టు 29 గిడుగు రామమూర్తి పంతులు జయంతి...)

-రాధశ్రీ

సెల్: 9494481210

క్రీడాకారులు ధ్యాన్‌చంద్ వారసులు కావాలి

(29 ఆగష్టు "జాతీయ క్రీడా దినం" సందర్భంగా)

మన దేశ క్రీడా జెండాను విశ్వ ఓలంపిక్ క్రీడా వేదికగా మూడు సార్లు (1928, 1932, 1936) ఎగురవేసిన బుందేల్‌ఖండ్ ఆణిముత్యం అత్యుత్తమ హాకీ క్రీడాకారుడు పద్మభూషనుడు మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టిన రోజు 29 ఆగష్టు 1905ను భరతావని నలుమూలల "జాతీయ క్రీడా దినం"గా ప్రతియేట పాటించుట ఆనవాయితీగా మారింది. భారత వీర సైనికుడు ధ్యాన్‌చంద్ క్రీడా జీవితంలో (1926-48 మధ్య కాలంలో) 1000కి పైగా హాకీ బంతితో గోల్స్‌ను ముద్దాడిన ఘనుడిగా ప్రతి ఒక్క భారతీయుడి మదిలో తిష్ట వేశారు. కోట్లాది భారత యువతను క్రీడల వైపుకు ఆకర్షించాలనే లక్ష్యంతో 1991-92లో నెలకొల్పిన దేశ అత్యుత్తమ క్రీడా పురస్కారం 'రాజీవ్‌గాంధీ ఖేల్ రత్న' అవార్డును 2021 నుంచి 'మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న'గా పునర్ నామకరణం చేయడం ముదావహం. క్రీడా కారులకు ఇవ్వనున్న అవార్డులను ప్రముఖ క్రీడాకారుల పేరున ఇవ్వడం సముచితంగా తోస్తున్నది. 2016 నుంచి దేశ అత్యుత్తమ క్రీడాకారుడికి ప్రదానంచేసే పురస్కారం కూడా "ధ్యాన్‌చంద్ జీవన సాఫల్య ఆవార్డు"గా అందించడం మనకు తెలుసు.

క్రీడల ప్రయోజనాలు :

క్రీడలతో వ్యక్తిగతంగా శారీరక, మానసిక ఆరోగ్యం, యువతలో జీవన నైపుణ్యాలు, జీవన ఎత్తుపల్లాల నియంత్రణ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్, శారీరక చురుకుదనం, ఒత్తిడి నిర్వహణ, ఆత్మవిశ్వాసాలను పెంచుటలో ఆటలు దోహదపడతాయి. గెలుపోటములను సమానంగా స్వీకరించడం క్రీడా స్ఫూర్తి నేర్పుతుంది. క్రీడలతో ఎముకల పటిష్టత, గుండె సంబంధ ఆరోగ్యం, స్థూలకాయాన్ని దూరం చేయడం, ప్రశాంత నిద్ర, శారీరక అవయవాల సమన్వయం, సమాజంలో గుర్తింపుతో పాటు ఆదర్శంగా నిలవడం, ఊపిరితిత్తుల ఆరోగ్యం, బిపి/షుగర్ నియంత్రణ, నిర్ణయం తీసుకునే నైపుణ్యం, రోగనిరోధక శక్తి పెరుగుదల, ఉద్యోగ సాధన లాంటి ముఖ్య ప్రయోజనాలు ఉన్నాయి.

దేశ క్రీడా కాగడాను విశ్వవ్యాప్తం చేసిన "ఖేల్ రత్నా"లు:

భారతదేశ అత్యుత్తమ చదరంగ ఆటగాడు, బాల మేధావి గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్‌కు తొలి "ఖేల్ రత్న" పురస్కారాన్ని 1991-92లో ప్రదానం చేశారు. నాటి నుంచి నేటి వరకు ఈ అత్యుత్తమ పురస్కారాన్ని పొందిన క్రీడా దిగ్గజాల జాబితాలో పంకజ్ అదానీ (బిలియర్డ్స్ అండ్ స్నూకర్), రోహిత్ శర్మ (క్రికెట్), మరియప్ప (పారా అత్లెటిక్స్), మనిక బాత్రా (టేబుల్ టెన్నిస్), వినేష్ పోగట్ (రెజ్లింగ్), గీతా సేతి (బిలియర్డ్స్), కరణం మల్లేశ్వరీ (వేయిట్ లిఫ్టింగ్), లియాండర్ పేస్ (టెన్నీస్), సచిన్ టెండూల్కర్ (క్రికెట్), ధన్‌రాజ్ పిల్లై (హాకీ), పుల్లెల గోపీచంద్ (బ్యాడ్‌మింటన్), అభినవ్ బింద్రా (షూటింగ్), అంజు బాబీ జార్జ్ (అత్లెటిక్స్), రాజవర్ధన్ సింగ్ రాథోడ్ (షూటింగ్), మహేంద్ర సింగ్ ధోనీ (క్రికెట్), మేరీ కోమ్ (బాక్సింగ్), విజెందర్ సింగ్ (బాక్సింగ్), సుశీల్ కుమార్ (రెజ్లింగ్), సైనా నెహవాల్ (బ్యాడ్మింటన్), గగన్ నరంగ్ (షూటింగ్), సానియా మిర్జా (టెన్నీస్), పి వి సింధూ (షటిల్), సాక్షి మాలిక్ (రెజ్లింగ్), విరాట్ కొహ్లీ (క్రికెట్), రాణి రాంపాల్ (హాకీ), బజరంగ్ పునియా (రెజ్లింగ్), దీపా మలిక్ (పారాలంపిక్స్), మీరాభాయ్ చానూ (వేయిట్ లిఫ్టింగ్), సర్దార్ సింగ్ (హాకీ), దేవెంద్ర జజరియా (పారాలింపిక్స్), జీతూ రాయ్ (షూటింగ్), దీపా కర్మాకర్ (జిమ్నాస్టిక్స్), రోజన్ సౌథీ (షూటింగ్), యోగేశ్వర్ దత్ (రెజ్లింగ్), విజయ్ కుమార్ (షూటర్), యం యస్ సంధూ (షూటింగ్), అంజలి భగత్ (షూటింగ్), బినామోల్ (అత్లెటిక్స్), జ్యోతిర్మయీ (అథ్లెటిక్స్), కుంజారాణి (వేయిట్ లిఫ్టింగ్), పుష్పెంద్ర కుమార్ (యాచింగ్), హోమి మోతివాలా (యాచింగ్) చోటు దక్కించుకోవడం హర్షదాయకం. ఈ పురస్కారంలో భాగంగా పతకం, సర్టిఫికెట్, 25 లక్షల నగదు అందించి సన్మానిస్తారు. ఖేల్ రత్నకు తోడుగా అర్జున ఆవార్డు, ద్రోణాచార్య ఆవార్డులు కూడా ప్రదానం చేయడం మనకు విదితమే.

ఆధునిక బాలలు/తల్లితండ్రులు ర్యాంకుల, మార్కుల వేటలో కొట్టుకుపోతున్నారు. నేటి స్మార్ట్ చదువులకు తోడుగా క్రీడలు కూడా తోడైతేనే పిల్లల సమగ్రాభివృద్ధి సుసాధ్యం అవుతుందని తల్లితండ్రులు, విద్యార్థులు తెలుసుకోవాలి. మన విద్యలో క్రీడలు ప్రధాన భాగం కావాలి. ఆటలు పిల్లల ముఖాల్లో సంతోష పువ్వులు పూయించాలి. క్రీడా ప్రాంగణం చెమటతో తడిసి ముద్ద కావాలి. యువతలో నిస్సత్తువ తరిమి వేవాలి. క్రీడాకారుడిగా పతకాల పంట పండించాలి. జాతీయ పతాక రెపరెపలను విశ్వవ్యాప్తం చేయాలి. నిర్వీర్య యువతలో క్రియాశీలతను జోడించుటకు ఆటపాటలు ఉపకరణాలుగా మారాలి. ఆటలు కూడా ఉద్యోగాలను పొందడానికి మార్గమని తెలుసుకోవాలి. నేటి యువభారతం క్రీడా నైపుణ్య జ్ఞానంతో ధ్యాన్‌చంద్ వారసుడిగా దేశ క్రీడా ప్రతిష్టను ఇనుమడింపజేయాలి. క్రీడలు కీర్తి తోరణాలు, ఆటలు అమూల్య ఆరోగ్య ప్రదాతలని రుజువు చేయాలి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

మహిళా సాధికారతపై జరిగిన తొట్టతొలి జి20 మంత్రిత్వ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ

న్యూఢిల్లీ, ఆగష్టు 28:మహిళా సాధికారతపై జరిగిన తొట్టతొలి జి20 మంత్రిత్వ సమావేశాన్ని ఉద్దేశించి కేంద్ర మహిళా, శిశు సంక్షేమ, అభివృద్ధి మంత్రి స్మృతి ఇరానీ ప్రసంగించారు. సమావేశం గురువారం హైబ్రిడ్ ఫార్మట్‌లో మార్గరిటా లగూర్, ఇటలీలో జరిగింది. సమావేశంలో మాట్లాడుతూ, పరస్పర సహకారంతో జెండర్, మహిళలు కేంద్రంగా సమస్యలను పరిష్కరించేందుకు భారత్ కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి పునరుద్ఘాటించారు.

జెండర్ సమానత్వాన్నిప్రోత్సహించేందుకు, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, మహిళ భద్రత, రక్షణను బలోపేతం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ తీసుకున్న చొరవలను మంత్రి పట్టి చూపారు.

జెండర్ సమానత్వాన్ని, భాగస్వామ్య దేశాలలో మహిళా సాధికారతను ప్రోత్సహిస్తున్న దేశాలకు భారత్ సంఘీభావాన్ని స్మృతి ఇరానీ తన ప్రసంగంలో ప్రకటిస్తూ, జెండర్ సమానత్వాన్ని, అన్ని సహేతుకమైన వేదికల ద్వారా మహిళా సాధికారతకు సహకరించి, సమన్వయ పరిచేందుకు కట్టుబడి ఉన్న జి20 జెండర్ సమానత్వ బృందంలో చేరారు.

సమానత్వం, స్టెమ్ (ఎఐఇ), ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత, పర్యావరణం, రక్షణ సహా అన్ని రంగాలలో మహిళలు, ఆడపిల్లల అభివృద్ధికి సంబంధించిన లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్ళేందుకు ఉమ్మడి లక్ష్యాలను, భాగస్వామ్య బాధ్యతలను మహిళా సాధికారతపై జరిగిన జి20 సమావేశం అంగీకరించింది.

అమెరికా రాష్ట్రపతి కొలువులో పర్యావరణ విషయాలను పర్యవేక్షించే జాన్ కెర్రీతో కేంద్ర మంత్రి ఆర్‌కే సింగ్ టెలిఫోన్ సంభాషణ

న్యూఢిల్లీ, ఆగష్టు 28:అమెరికా రాష్ట్రపతి కొలువులో పర్యావరణ విషయాలను పర్యవేక్షించే శ్రీజాన్ కెర్రీతో భారత కేంద్ర విద్యుత్, ఎంఎన్ఆర్ఈ శాఖల మంత్రి శ్రీ ఆర్‌కే సింగ్ టెలిఫోన్‌లో సంభాషించారు. భారతదేశం మొత్తగా 146 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని చేరుకున్నందుకు శ్రీజాన్ కెర్రీ అభినందించారు. ఇందులో 63 గిగావాట్ల పునరుత్పాదకపు కేంద్రాలు నిర్మాణంలో ఉండగా.. మరో 25 గిగావాట్ల మేర సామర్థ్యం కలిగిన పునరుత్పాదక బిడ్‌లతో ఈ రంగంలో సాధించిన విజయాలకు గాను శ్రీజాన్ కెర్రీ భారతదేశాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎరువులు, చమురు శుద్ధిలో గ్రీన్ హైడ్రోజన్‌ను ఉపయోగించాలని భారతదేశం ప్రతిపాదించింది. గ్రే హైడ్రోజన్ స్థానంలో గ్రీన్ హైడ్రోజన్ భర్తీ చేయడం తమ ప్రభుత్వ నిబద్ధతలో భాగమని భారత్ పేర్కొంది. ఈ విషయాన్ని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మరియు ఎంఎన్ఆర్ఈ శాఖల మంత్రి శ్రీ ఆర్‌కే సింగ్.. నిన్న సాయంత్రం అమెరికా దేశ రాష్ట్రపతి కొలువులో పర్యావరణ విషయాలను పర్యవేక్షించే శ్రీజాన్ కెర్రీతో టెలిఫోన్ సంభాషణ సందర్భంగా వివరించారు. గౌరవనీయులైన భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పర్యావరణానికి అత్యంత ప్రాముఖ్యతనిస్తారని శ్రీ సింగ్ అమెరికా అధ్యక్ష ప్రతినిధికి నొక్కిచెప్పారు. పునరుత్పాదక విద్యుత్ నిల్వ వ్యయాన్ని తగ్గించే అవసరాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. విద్యుత్ మరియు సాంకేతికతల ఆవిష్కరణల రంగంలో భారత్, అమెరికా దేశాలు కలిసి పనిచేయవచ్చని సూచించారు.

4000 మెగావాట్ అవర్ బ్యాటరీ స్టోరేజీల కోసం బిడ్‌లను ఆహ్వానించే ప్రక్రియలో భారత్ ఉందని ఆయన తెలిపారు. వ్యవస్థాపిత సౌర మరియు వాయు సామర్థ్యంలో దాదాపు 100 గిగావాట్లను దాటి.. దేశం ఇటీవల సాధించిన మైలురాయి గురించి కూడా మంత్రి శ్రీ కెర్రీకి వివరించారు. తాము హైడ్రో సామర్థ్యాన్ని కూడా జోడిస్తే మొత్తం వ్యవస్థీకృత పునరుత్పాదక సామర్థ్యం 147 మెగావాట్లకు చేరిందని వివరించారు. దీనికి తోడు 63 గిగా వాట్ల పునరుత్పాదక సామర్థ్యం నిర్మాణంలో ఉందని, దీంతో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారత్ ఒకటిగా నిలిచిందని వివరించారు. అత్యంత ఖర్చుతో కూడిన గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని ప్రారంభించడానికి నేషనల్ హైడ్రోజన్ ఎనర్జీ మిషన్ ప్రారంభించబడిందని శ్రీ సింగ్ కెర్రీకి తెలియజేశారు. హైడ్రోజన్‌ను ఇంధనంగా ఉపయోగించేలా మార్గం సుగమం చేయడానికి.. వచ్చే 3-4 నెలల్లో భారతదేశం గ్రీన్ హైడ్రోజన్ కోసం కాంపిటిటివ్ బిడ్‌లను ఆహ్వానించనుందని ఆయన అన్నారు. 4000 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్ సామర్థ్యం కోసం బిడ్ల ఆహ్వానించాలని భారత్ చూస్తోందని వివరించారు. ఇతర దేశాలు కూడా తమ ఖర్చులను తగ్గించడానికి మరిన్ని ఎలక్ట్రోలైజర్ ప్లాంట్లతో ముందుకు రావాలని అభిప్రాయపడ్డారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ కోసం ఇన్‌పుట్స్ మెటీరియల్‌ను భద్రపరచేలా లిథియం కోసం.. ప్రత్యామ్నాయ సరఫరా గొలుసు ఏర్పాటుకు భారత్ మరియు అమరికా కృషి చేయాలని సూచించబడింది. శక్తి పరివర్తనపై చర్చలను మరింతగా ముందుకు తీసుకెళ్లడానికి శ్రీ సింగ్, శ్రీ కెర్రీ అతి త్వరలో సమావేశం కానున్నారు.

'ట్రాన్స్‌ఫర్మెటివ్ మొబిలిటీ' చొరవలో భాగస్వాములు కావాలని రాష్ట్రాలను కోరిన కేంద్ర మంత్రి ఆర్‌కె సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 28:దేశంలో విద్యుత్ వాహనాలను ప్రోత్సహించే ప్రయత్నాలలో భాగంగా.. కేంద్ర విద్యుత్ మరియు నూతన ఉ పునరుత్పాదక ఇంధన శాఖల మంత్రి శ్రీ ఆర్‌కె సింగ్ అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతో సహా కేంద్ర మంత్రులు, సహాయ మంత్రులకు(స్వతంత్ర బాధ్యత) ఒక లేఖ రాశారు. భారత ప్రభుత్వం చేపట్టిన సరికొత్త 'ట్రాన్స్‌ఫర్మెటివ్ మొబిలిటీ' చొరవలో భాగస్వామ్యం కావాలని కోరారు. సంబంధిత మంత్రిత్వ శాఖలు/ డిపార్ట్‌మెంట్‌లు తమ అధికారిక వాహనాల సముదాయాన్ని ప్రస్తుత ఉన్న అంతర్గత దహన యంత్రం (ఐసీఈ)/ పెట్రోల్/ డీజిల్ వాహనాల నుండి ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవాలని సూచించారు.

ఇకపై ప్రభుత్వపు అన్ని అధికారిక ప్రయోజనాల కోసం ఈ తరహా వాహనాలను వినియోగించేలా చర్యలు చేపట్టాలని మంత్రి కోరారు. ఈ తరహా చర్య దేశంలోని సాధారణ ప్రజలకు ఒక ఉదాహరణగా నిలుస్తుందని తెలిపారు. ఈ-మొబిలిటీకి మారడానికి ఈ చర్య ఎంతగానో ప్రోత్సహకరంగా నిలుస్తుందని తాము భావిస్తున్నామని మంత్రి తెలిపారు. బహుళ లక్ష్యాలను చేరుకోవడానికి ఎలక్ట్రిక్ వాహనాలను (ఈవీలు) ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన ఈ-ఎలక్ట్రిక్ క్యాంపెయిన్‌లో భాగంగా ఈ చొరవ నిలుస్తుంది - కర్బన్ ఉద్గారాల తగ్గింపు, ఇంధన భద్రత, ఇంధన సామర్థ్యం పెంపు మొదలైన లక్ష్యాలను సాధించేందుకు గాను ఈ చర్య ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి జన్-ధన్ యోజన (పి.ఎం.జె.డి.వై) - ఆర్థిక సమ్మిళిత వృద్ధి కోసం జాతీయ పథకం - విజయవంతంగా అమలై ఏడేళ్ళు పూర్తిచేసుకుంది

న్యూఢిల్లీ, ఆగష్టు 28:అణగారిన వర్గాలు, అదేవిధంగా ఇప్పటివరకు సామాజికంగా, ఆర్థికంగా నిర్లక్ష్యం చేయబడిన తరగతులకు చెందిన ప్రజలకు ఆర్థిక చేరిక మరియు మద్దతును అందించడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉంది. సమ్మిళిత వృద్ధి కి తోడ్పడే, ఆర్థిక చేరిక అనేది ప్రభుత్వ జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశం. పేదలకు వారి పొదుపును అధికారిక ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడానికి ఇది ఒక మార్గాన్ని అందిస్తుంది కనుక ఇది చాలా ముఖ్యం. అధిక వడ్డీకి డబ్బు అప్పు ఇచ్చేవారి బారి నుండి వారిని కాపాడటంతో పాటు గ్రామాల్లో వారి కుటుంబాలకు డబ్బులు అందుబాటులో ఉంచడానికి ఇది ఒక మార్గంగా ఉపయోగపడుతుంది. ఈ నిబద్ధతకు ఒక ముఖ్య కార్యక్రమం గా ప్రధానమంత్రి జన్-ధన్-యోజన (పి.ఎం.జె.డి.వై) ప్రారంభమయ్యింది. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక చేరిక కార్యక్రమాలలో ఒకటిగా పేరుగాంచింది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, 2014 ఆగష్టు, 15వ తేదీన తమ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో, పి.ఎం.జె.డి.వై. ని ప్రకటించారు. అనంతరం, ఆగష్టు 28వ తేదీన ఈ పథకాన్ని ప్రారంభిస్తూ, ఒక విష వలయం నుండి పేదలకు విముక్తిని కలిగించే పండుగ గా ప్రధానమంత్రి ఈ సందర్భాన్ని అభివర్ణించారు.

పి.ఎం.జె.డి.వై. 7వ వార్షికోత్సవం సందర్భంగా, ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్, ఈ పథకం యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు.

ఈ మేరకు శ్రీమతి నిర్మలా సీతారామన్ ఒక ట్వీట్ చేస్తూ, "పి.ఎం.జె.డి.వై. ప్రారంభమైన తర్వాత 7 సంవత్సరాల స్వల్ప వ్యవధిలో చేపట్టిన చర్యలు ప్రభావవంతంగా ఉన్నాయి. ఇది పరివర్తన మరియు దిశాత్మక మార్పు రెండింటినీ ఉత్పత్తి చేసింది. తద్వారా అభివృద్ధి చెందుతున్న ఎఫ్.ఐ. పర్యావరణ వ్యవస్థను సమాజంలోని చివరి వ్యక్తి కి, అంటే, పేదలలో అత్యంత పేద వారికి సైతం ఆర్థిక సేవలను అందించగల సామర్థ్యాన్ని ఎలా కలిగి ఉంది. పి.ఎం.జె. డి.వై. కి అంతర్లీన స్తంభాలుగా ఉన్న, బ్యాంకింగ్ సౌకర్యం లేని వారికి బ్యాంకు సేవలు అందుబాటులోకి తేవడం; భద్రత లేని వారికి భద్రత కల్పించండం; నిధులు లేని వారికి నిధులు అందుబాటులోకి తేవడం వంటి చర్యల ద్వారా బహుళ-వాటాదారుల సహకార విధానాన్ని అవలంబించడం సాధ్యమయ్యింది. అదేవిధంగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, సేవలు అందుబాటులో లేని ప్రాంతాలతో పాటు తక్కువ సేవలు అందుబాటులో ఉన్న ప్రాంతాలకు కూడా మెరుగైన సేవలందించడం జరుగుతోంది." అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి డా. భగవత్ కరద్ కూడా, పి.ఎం.జె.డి.వై. గురించి, తన ఆలోచనలను వ్యక్తం చేశారు.

ఈ మేరకు డా. భగవత్ కరద్ ఒక ట్వీట్ చేస్తూ, "ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన (పి.ఎమ్.జె.డి.వై.) భారతదేశంతో పాటు, అంతర్జాతీయంగా ఆర్థిక చేరిక కోసం అత్యంత వేగంగా వ్యాప్తి చెందిన కార్యక్రమాలలో ఒకటి. సమ్మిళిత వృద్ధికి ఒక సాధనంగా, ఆర్థిక చేరిక అనేది ప్రభుత్వ అగ్రశ్రేణి ప్రాధాన్యత లలో ఒకటిగా ఉంది. పేదలకు వారి పొదుపు మొత్తాన్ని, అధికారిక ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడానికి ఇది ఒక మార్గాన్ని కల్పిస్తుంది. అదేవిధంగా, అధిక వడ్డీకి రుణాలు ఇచ్చే వారి బారి నుండి ప్రజలను రక్షించడంతో పాటు, వారి కుటుంబాలకు పొదుపు మొత్తాన్ని అందించే మార్గాన్ని ఇది కల్పిస్తుంది." అని పేర్కొన్నారు.

ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేసి 7 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈ పథకం యొక్క ప్రధాన అంశాలు, విజయాలను మనం ఒక సారి పరిశీలిద్దాం.

నేపథ్యం

ప్రధాన మంత్రి జన్-ధన్-యోజన (పి.ఎం.జె.డి.వై.) అనేది బ్యాంకింగ్ / పొదుపు, డిపాజిట్ ఖాతాలు, చెల్లింపులు, రుణాలు, బీమా, పింఛను వంటి ఆర్థిక సేవలను అందుబాటు విధానంలో ఉపయోగించి, ఆర్థిక చేరికను సాధించడం కోసం రూపొందించిన ఒక జాతీయ పథకం.

1. లక్ష్యాలు: అసరసమైన ధరలో ఆర్థిక ఉత్పత్తులు, సేవలను అందుబాటులో పొందడాన్ని నిర్ధారించడం. తక్కువ ఖర్చుతో విస్తృతంగా చేరుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం.

2. పథకం యొక్క ప్రాథమిక సిద్ధాంతాలు: బ్యాంకింగ్ సౌకర్యం లేని వారికి బ్యాంకు సేవలు అందుబాటులోకి తేవడం - సరళీకృత కె.వై.సి.; ఈ-కె.వై.సి.; శిబిరాలు నిర్వహించి ఖాతాలు తెరవడం, కనీస మొత్తం జమ చేయకుండా జీరో బ్యాలెన్స్, ఎటువంటి చార్జీలు లేకుండా, కనీస పత్రాలతో, ప్రాథమిక పొదుపు బ్యాంకు డిపాజిట్ (బి.ఎస్.బి.డి) ఖాతాను తెరవడం.

భద్రత లేని వారికి భద్రత కల్పించండం - వ్యాపారి ప్రదేశాలలో నగదు ఉపసంహరణ, చెల్లింపుల కోసం స్వదేశీ డెబిట్ కార్డుల జారీ, 2 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా కల్పించడం.

నిధులు లేని వారికి నిధులు అందుబాటులోకి తేవడం - సూక్ష్మ-బీమా, వినియోగం కోసం ఓవర్‌డ్రాఫ్ట్, సూక్ష్మ - పింఛను, సూక్ష్మ-రుణాలు వంటి ఇతర ఆర్థిక ఉత్పత్తులను అందుబాటులోకి తేవడం.

3.ప్రారంభ లక్షణాలు: దిగువ పేర్కొన్న 6 స్తంభాల ఆధారంగా, ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది:

బ్యాంకింగ్ సేవలకు యూనివర్సల్ యాక్సెస్ - బ్రాంచ్ మరియు బి.సి.

అర్హత ఉన్న ప్రతి వయోజనునికి 10,000/- రూపాయల మేర ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయంతో ప్రాథమిక పొదుపు బ్యాంకు ఖాతాలు.

ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం కింద - పొదుపును ప్రోత్సహించడం, ఏ.టీ.ఎం.ల వినియోగం, రుణాలు తీసుకోవడానికి సిద్ధపడడం, బీమా, పింఛను పొందడం, బ్యాంకు కార్యకలాపాల కోసం ప్రాథమిక మొబైల్ ఫోన్ లను ఉపయోగించడం వంటి వాటిపై అవగాహన కల్పించడం.

రుణాలు తీసుకుని కట్టలేక పోయిన వారి కోసం బ్యాంకులకు కొంత హామీని అందించడానికి - రుణ హామీ నిధి ఏర్పాటు

బీమా - 2014 ఆగష్టు, 15వ తేదీ నుండి 2015 జనవరి, 31వ తేదీ మధ్య కాలంలో బ్యాంకు ఖాతాలు తెరిచిన వారికి, 1,00,000 రూపాయల వరకు ప్రమాద బీమా; 30,000 రూపాయల వరకు జీవిత బీమా; కల్పించడం జరిగింది.అసంఘటిత రంగం కోసం పింఛను పథకం

4. గత అనుభవం ఆధారంగా పి.ఎం.జె.డి.వై. లో అవలంబించిన ముఖ్యమైన విధానం:విక్రేతతో టెక్నాలజీ లాక్-ఇన్‌తో ప్రారంభించిన ఆఫ్-లైన్ ఖాతాల పద్ధతికి బదులుగా కోర్ బ్యాంకింగ్ సిస్టమ్ ఉన్న బ్యాంకుల్లో తెరిచిన ఖాతాలు ఆన్-లైన్ ఖాతాలుగా పరిగణిస్తారు.

లరూపే డెబిట్ కార్డ్ ద్వారా లేదా ఆధార్ అనుసంధానంతో చెల్లింపు విధానం (ఏ.ఈ.పి.ఎస్) ద్వారా ఏదైనా ఉపయోగించుకోవచ్చు.

ఫిక్స్‌డ్-పాయింట్ బిజినెస్ కరస్పాండెంట్‌లు గందరగోళ కె.వై.సి. విధానానికి బదులు, సరళీకృత కె.వై.సి./ ఈ.కె.వై.సి. విధానం

5. కొత్త లక్షణాలతో పి.ఎం.జె.డి.వై. పొడిగింపు -కొన్ని మార్పులతో సమగ్ర పి.ఎం.జె.డి.వై. కార్యక్రమాన్ని 2018 ఆగష్టు, 28వ తేదీ దాటి పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

'ప్రతి గృహస్థుడు' నుండి బ్యాంకు ఖాతా లేని 'ప్రతి వయోజనుడి' వైపు దృష్టి సారించడం జరిగింది.

రూపే కార్డు బీమా - 2018 ఆగష్టు, 28వ తేదీ తర్వాత ప్రారంభించిన పి.ఎం.జె.డి.వై. ఖాతాదారులకు రూపే కార్డులపై ఉచిత ప్రమాద బీమా రక్షణ లక్ష రూపాయల నుండి 2 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది.

ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాలలో పెరుగుదల -

ఓ.డి. పరిమితి 5,000/- రూపాయల నుండి 10,000/- రూపాయలకు రెట్టింపు చేశారు. 2,000/- రూపాయలవరకు షరతులు లేకుండా ఓ.డి. ఇస్తారు.

ఓ.డి. కోసం గరిష్ట వయోపరిమితిని 60 నుండి 65 సంవత్సరాలకు పెంచారు.

6. వి. ఎం. జె. డి. వై. ప్రభావం:పి.ఎం.జె.డి.వై. అనేది ప్రజల-కేంద్రీకృత ఆర్థిక కార్యక్రమాలకు పునాది వంటిది. ప్రత్యక్ష ప్రయోజన బదిలీ అయినా, కోవిడ్-19 ఆర్థిక సహాయం అయినా, పి.ఎం.-కిసాన్; ఎం.జి.ఎన్.ఈ.జి.ఏ. కింద పెరిగిన వేతనాలు, జీవిత మరియు ఆరోగ్య భీమా కవరేజ్ అయినా, వీటిలో ఏ కార్యక్రమమైనా, మొదటి అడుగు ప్రతి వయోజనుడికీ బ్యాంకు ఖాతా అందించడం వంటి అనేక పనులను పి.ఎం.జె.డి.వై. దాదాపు పూర్తి చేసింది .

2014 మార్చి నుండి 2020 మార్చి మధ్య కాలంలో తెరిచిన ప్రతి 2 బ్యాంకు ఖాతాలలో ఒకటి పి.ఎం.జె.డి.వై. ఖాతా. దేశవ్యాప్త లాక్డౌన్ జరిగిన 10 రోజుల వ్యవధిలో, దాదాపు 20 కోట్ల మంది మహిళల పి.ఎం.జె.డి.వై. ఖాతాలకు ఎక్స్-గ్రేషియా జమ చేయడం జరిగింది.

పేదలకు వారి పొదుపు మొత్తాన్ని, అధికారిక ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడానికి జన్-ధన్ ఖాతా ఒక మార్గాన్ని కల్పించింది. అదేవిధంగా, అధిక వడ్డీకి రుణాలు ఇచ్చే వారి బారి నుండి ప్రజలను రక్షించడంతో పాటు, వారి కుటుంబాలకు పొదుపు మొత్తాన్ని అందించే మార్గాన్ని ఇది కల్పించింది. పి.ఎం.జె. డి.వై. - బ్యాంకు ఖాతాలు లేని వారిని బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చింది. భారతదేశ ఆర్థిక నిర్మాణాన్ని విస్తరించింది. దాదాపు ప్రతి వయోజనుడికి ఆర్థిక చేరికను తీసుకువచ్చింది.

ప్రస్తుత కోవిడ్-19 సమయాలలో, ఈ ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డి.బి.టి.) అనేది సమాజంలోని బలహీన వర్గాలకు సాధికారత మరియు ఆర్థిక భద్రతను అందించిన అద్భుతమైన వేగవంతమైన, ఇబ్బందులు లేని విధానంగా మనం చూశాము. మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే, ప్రధానమంత్రి జన్-ధన్ ఖాతాల ద్వారా డి.బి.టి. లు ప్రతి రూపాయి దాని ఉద్దేశించిన లబ్దిదారుడికి చేరేలా మరియు ఎటువంటి దైహిక లీకేజీ లేకుండా నిరోధించాయి.

'రాజ్యాంగ రచన'.. ఇ-ఫొటో ప్రదర్శన సహా 'చిత్రాంజలిఏ75' చలనచిత్ర

న్యూఢిల్లీ, ఆగష్టు 28: 'రాజ్యాంగ రచన'.. ఇ-ఫొటో ప్రదర్శనసహా 'చిత్రాంజలిఏ75' చలనచిత్ర పోస్టర్ల వాస్తవిక ప్రదర్శనను కేంద్ర సమాచార-ప్రసార; క్రీడా-యువజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్‌తోపాటు కేంద్ర పర్యాటక-సాంస్కృతిక, ఈశాన్యప్రాంత అభివృద్ధి శాఖల మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ఇవాళ ప్రారంభించారు. కేంద్ర మత్స్య-పశుసంవర్ధక-పాడి పరిశ్రమల శాఖతోపాటు సమాచార-ప్రసార శాఖల సహాయమంత్రి డాక్టర్ ఎల్.మురుగేశన్; సాంస్కృతిక-పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ అర్జున్‌రామ్ మేఘ్వాల్; విదేశాంగ-సాంస్కృతిక శాఖల సహాయమంత్రి శ్రీమతి మీనాక్షి లేఖి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' నేపథ్యంలో సమాచార-ప్రసార శాఖ వివిధ మాధ్యమ సంస్థలతో సంయుక్తంగా నిర్వహిస్తున్న 'విశిష్ట వారం' వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టింది. ఈ మేరకు భారీ ప్రజా కార్యక్రమాల ద్వారా స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో సమర, అజ్ఞాత యోధుల త్యాగాలను స్మరిస్తూ, నవ భారత పయనాన్ని ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమ లక్ష్యం.

ఈ సందర్భంగా శ్రీ అనురాగ్ ఠాకూర్ ప్రసంగిస్తూ- రాజ్యాంగ రచన గురించి ప్రజలకు తెలియజేయడమే సంబంధిత ఇ-ఫొటో ప్రదర్శన ఉద్దేశమని పేర్కొన్నారు. 'ప్రజా భాగస్వామ్యం' దిశగా

ఛత్తీస్‌గఢ్‌లోని నవ రాయపూర్‌లో నూతన సెంట్రల్ సెక్రటేరియట్ భవనాన్ని ప్రారంభించిన హర్దీప్ సింగ్ పూరి

న్యూఢిల్లీ, ఆగష్టు 28:కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలు, పెట్రోలియం, సహజవాయువు శాఖల మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి ఈరోజు ఛత్తీస్‌గఢ్‌లోని నవ రాయపూర్‌లో నూతన సెంట్రల్ సెక్రటేరియట్ భవనాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ (సిపిడబ్ల్యూడి) ఈ భవన నిర్మాణాన్ని రూ. 66.91 కోట్ల వ్యయంతో నిర్మించింది. ఇది 15 కేంద్ర ప్రభుత్వ విభాగాలకు వసతి కల్పిస్తుంది, ఏటా రూ. 4 కోట్ల అద్దె డబ్బు ఆదా అవుతుంది.

ఈ సందర్భంగా శ్రీ పూరి మాట్లాడుతూ, 100 కిలోవాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన పైకప్పు సోలార్ ప్యానెల్‌లు, ఎల్‌ఈడి ఫిట్టింగ్‌లు, వనరులను సంరక్షించడంలో సహాయపడే హరిత, ఇంధన-పొదుపు చర్యలను భవనంలో చేపట్టినందుకు సిపిడబ్ల్యూడిని ప్రశంసించారు. సిపిడబ్ల్యూడి గత 167 సంవత్సరాలుగా జాతి నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని ఆయన అన్నారు. గత 7 సంవత్సరాలలో, డిపార్ట్‌మెంట్ నాణ్యమైన నిర్మాణాలను నిర్మించడమే కాకుండా వాటిని నిర్ణీత సమయంలో, మంజూరు చేసిన బడ్జెట్‌లో పూర్తి చేయడంపై దృష్టి సారించింది. అదే పద్ధతిని ఇతర చోట్ల కూడా ఉపయోగించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాజా నిర్మాణ సాంకేతికతలను చేర్చాలని, పర్యావరణ అనుకూల స్థానిక పదార్థాలను ఉపయోగించాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు.

నవ రాయపూర్‌లోని కొత్త సెంట్రల్ సెక్రటేరియట్ భవనం 11,476 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. 5 అంతస్తులు, బేస్‌మెంట్‌తో విస్తరించి ఉంది. ఇది 800 అధికారులకు కార్యాలయ వసతి కల్పించడమే కాకుండా, 192 వాహనాల పార్కింగ్ సామర్థ్యం కలిగి ఉంది. ఈ భవనం 3-స్టార్ 'గృహ' రేటింగ్‌ను కలిగి ఉంది, ఎందుకంటే ఇది పర్యావరణ అనుకూలమైన, నిలకడ లక్షణాలను కలిగి ఉంది. ఇది జీపీఆర్ఏ వసతి ప్రాంగణానికి కేవలం 1.5 కి.మీ దూరంలో ఉంది. ప్రభుత్వ అధికారులకు రాకపోకలకు చాలా సమయం ఆదా చేస్తుంది.

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు -కరీంనగర్ జిల్లా జడ్జి ప్రియదర్శిని

కరీంనగర్ ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): సెప్టెంబర్ 11న జరుగనున్న మెగా లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా జడ్జి ప్రియదర్శిని అన్నారు. రాజీల ద్వారా కేసులు పరిష్కారం అయ్యేందుకు పోలీసు అధికారులు ఇరువర్గాలతో మాట్లాడి సయోద్య కుదుర్చాలని చెప్పారు.

కరీంనగర్ జిల్లా జడ్జి ప్రియదర్శిని శనివారంనాడు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలకు చెందిన పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్, జైళ్ళశాఖ అధికారులతో కో-ఆర్డినేషన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించడం కోసమే లోక్‌అదాలత్ నిర్వహించబడుతుందన్నారు. ఎక్కువ కేసులు పరిష్కారం కావడం వల్ల వివిధ పోలీస్‌స్టేషన్లలో పెండింగ్ కేసుల సంఖ్య తగ్గుతుందని చెప్పారు. పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోపు దర్యాప్తులను పూర్తిచేయాలని తెలిపారు చార్జీషీట్లు దాఖలు చేసిన కేసుల్లో సిసి నెంబర్లు తీసుకోవడంలో ఏవైనా కారణాలతోజాప్యం జరిగినట్లయితే తన దృష్టికి తీసుకరావాలని కోరారు. న్యాయస్థానాల ద్వారా ఉన్న ఇబ్బందులను తనదృష్టికి తీసుకవచ్చినట్లయితే కారణాలను పరిశీలించి పరిష్కరిస్తానన్నారు. వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని తెలిపారు. రాబోవు లోక్‌అదాలత్‌లో ఎక్కువకేసులను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని, సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ నుండి అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్, సిసిఆర్‌బి ఏసిపి మదన్‌లాల్, ఇన్స్‌పెక్టర్లు రాజేష్, టి మురళీ, కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీలో జరిగిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన - కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా

న్యూఢిల్లీ, ఆగష్టు 28:ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల కమిటీ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ కుమార్ మిశ్రా అధ్యక్షత వహించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశానికి హాజరైన స్వాతంత్ర్య సమరయోధులను శ్రీ అజయ్ కుమార్ మిశ్రా సన్మానించారు.

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, శ్రీ అజయ్ కుమార్ మిశ్రా, ప్రారంభోపన్యాసం చేస్తూ, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75వ సంవత్సరంలో దేశం 'ఆజాదీ-కా-అమృత్-మహోత్సవ్' జరుపుకుంటోందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పూర్తి అంకితభావంతో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధుల అమూల్యమైన కృషిని దేశం ఎన్నటికీ మర్చిపోదని, ఆయన పేర్కొన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా ఆదేశాల మేరకు, స్వాతంత్ర్య సమరయోధుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందనీ, వారికి అత్యుత్తమ సదుపాయాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందనీ, శ్రీ మిశ్రా అన్నారు.

ఈ సమావేశంలో, స్వాతంత్ర్య సమరయోధులు అనేక సూచనలు ఇచ్చారు. వారి సూచనలను విన్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, వాటిని పరిశీలించి, త్వరితగతిన చర్యలు తీసుకుంటామని, హామీ ఇచ్చారు.

ఒడిశా మోసం కేసులలో పోస్టల్ శాఖ చర్యలు

న్యూఢిల్లీ, ఆగష్టు 28:పోస్టల్ వ్యవస్థ పై ప్రజలు చూపిస్తున్న విశ్వాసం కొనసాగేలా చూస్తామని కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ పోస్టల్ శాఖ కార్యదర్శి శ్రీ వినీత్ పాండే అన్నారు.పోస్టల్ వ్యవస్థను మరింత పటిష్టం చేసి అవినీతి, మోసాలకు తావు లేకుండా చూస్తామని ఆయన అన్నారు. ఈ రోజు ఇక్కడ విలేఖరుల సమావేశంలో మాట్లాడిన శ్రీ వినీత్ పాండే ఒడిశాలో ఇటీవల వెలుగుచూసిన మోసం కేసులలో శాఖ తీసుకున్న చర్యలను వివరించారు. సమావేశంలోసీనియర్ డిడిజి (విజిలెన్స్) , చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీ వినయ ప్రకాష్ సింగ్, ఇతర సీనియర్ పోస్ట్ అధికారులు ఒడిశా చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ శ్రీ సువేందు స్వైన్ ఒడిశా నుంచి విర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

2021 ఆగష్టు21 న కమ్యూనికేషన్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణ కోరాపుట్ లో పర్యటించినప్పుడు ఆయన దృష్టికి కోరాపుట్ డివిజన్ లోని లేచి పేట,మల్కనగిరి, బీజంగివాడ పోస్ట్ ఆఫీసుల్లో జరిగిన మూడు మోసం కేసులను ప్రజలు, ప్రసార వ్యవస్థల ప్రతినిధులు తీసుకుని వచ్చారు.

ఈ మూడు కేసుల్లో 2.44 కోట్ల రూపాయల లావాదేవీలు ఉన్నాయని శ్రీ పాండే తెలిపారు. సంబంధిత పోస్ట్‌మాస్టర్‌లందరూ ఇప్పటికే సస్పెన్షన్‌లో ఉన్నారు. లాచిపేట మరియు మల్కన్ గిరి కాలనీ పోస్టాఫీసులలో శ్రీ బిశ్వనాథ్ పొడియామి పాల్పడిన మోసాలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.భేజంగివాడ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ శ్రీ మన పూజారిని పోలీసులు అరెస్టు చేసి ఐపీసీ సెక్షన్ 408, 409, 420, 468, 471 మరియు 473 కింద కేసు నమోదు చేశారు. విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని సీబీఐ, పోలీసులను మంత్రిత్వ శాఖ కోరింది. నిందితులు, వారి కుటుంబ సభ్యుల పేరిట ఉన్న ఆస్తులను జప్తు చేయడానికి ఆదేశాలు జారీ అయ్యాయి.

లాచి పేట పోస్ట్ ఆఫీస్ కేసులో శాఖాపరమైన విచారణ ఇప్పటికే పూర్తయింది. మిగిలిన రెండు కేసులలో ప్రాథమిక విచారణ పూర్తి అయ్యింది. నెల రోజుల్లో పూర్తి విచారణ పూర్తి అవుతుంది. ప్రాథమిక నేరస్థులపై కఠిన చర్యలను తీసుకుంటామని శ్రీ పాండే తెలిపారు. ఈ మోసాలకు సహకరించిన వారందరిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రజల వద్దకు ఆయుష్ .. కలసి పనిచేయనున్న ఈశాన్య ప్రాంత రాష్ట్రాలు

న్యూఢిల్లీ, ఆగష్టు 28:ఆయుష్ వైద్య విధానాన్ని ప్రజలకు చేరువలోకి తీసుకుని వెళ్ళడానికి కలిసి పనిచేయాలని ఈశాన్య ప్రాంత రాష్ట్రాలు నిర్ణయించాయి. ఆయుష్ వైద్య విధానం ద్వారా వ్యాధుల నివారణ, చికిత్స, పునరావాస అంశాల ప్రయోజనాలను ప్రజలకు అందించడానికి సంఘటితంగా ఈ రాష్ట్రాలు పనిచేయనున్నాయి. ఆగస్టు 28వ తేదీన ఆయుష్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో ఈశాన్య ప్రాంత రాష్ట్రాల ఆరోగ్య, ఆయుష్ శాఖల మంత్రులు పాల్గొనున్నారు. కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్, ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎం. ముంజాపర మహేంద్రభాయ్ మరియు అసోం ముఖ్యమంత్రి శ్రీ హిమంత బిశ్వాస్ శర్మతో సహా పలువురు ఇతర ప్రముఖులు సమావేశానికి హాజరవుతారు. ఈ సమావేశం గౌహతిలో ఖానాపారా అస్సాం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ లో జరుగుతుంది.

ఈశాన్య రాష్ట్రాల్లో లభిస్తున్న సహజ వనరులు, అమలులో ఉన్న సాంప్రదాయ పద్ధతులు ఆయుష్ వైద్య విధానంలో కీలకంగా ఉంటాయి. దీని వల్ల ఈశాన్య ప్రాంతంలో ఆయుష్ వైద్య విధానాన్ని మరింత సమర్థంగా పటిష్టంగా అమలు చేయడానికి అవకాశం ఉందని గుర్తించారు. ఈ సమావేశంలో ఆయుష్ వైద్య విధానం ప్రయోజనాలు,వ్యాధుల నివారణ, చికిత్స, పునరావాస అంశాలలో దీని ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఈ విధానాన్ని వారికి మరింత చేరువలోకి తీసుకుని వెళ్ళడానికి అనుసరించవలసిన కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందిస్తారు. కోవిడ్ నివారణ, చికిత్సలో ఆయుష్ ప్రయోజనాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు.

ఈశాన్య ప్రాంత రాష్ట్రాల్లో ఆయుష్ వైద్య విధానానికి ప్రాచుర్యం కల్పించడానికి అవసరమైన మౌలిక సౌకర్యాలను జాతీయ ఆయుష్ మిషన్ కింద కల్పించే అంశానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రాధాన్యత ఇస్తోంది. 50 పడకల ఆయుష్ ఆసుపత్రులను నెలకొల్పడంతో పాటు,పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు మరియు జిల్లా ఆసుపత్రులు లాంటి ప్రజారోగ్య కేంద్రాల్లో ఆయుష్ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకుని రావడానికి మంత్రిత్వ శాఖ సహకరిస్తున్నది. గతంలో మంత్రిత్వ శాఖ ఈ ప్రాంతంలో ఔషధ మొక్కల సాగు విస్తీర్ణాన్ని ఎక్కువ చేయడానికి సహకారం అందించింది.

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఆయుర్వేద మరియు హోమియోపతిక్ ఎడ్యుకేషన్‌గా షిల్లాంగ్‌లోని నార్త్-ఈస్టర్న్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద అండ్ హోమియోపతి పనిచేస్తోంది.అరుణాచల్ ప్రదేశ్ లోని పసిఘాట్ లో ఉన్న నార్త్ ఈస్టర్న్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫోక్ మెడిసిన్ పేరును నార్త్ ఈస్టర్న్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద మరియు ఫోక్ మెడిసిన్ రీసెర్చ్ గా మార్చి తాగిన గుర్తింపును ఇవ్వడానికి కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. దీనివల్ల ఈ ప్రాంతంలో ఆయుర్వేద విద్య మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం కలుగుతుంది. అంతేకాకుండా, కోవిడ్ -19 మహమ్మారి సమయంలో మానవ వనరుల తో సహా అభివృద్ధి చెందిన ఇతర మౌలిక సదుపాయాలు ఈ ప్రాంతంలోని ప్రజలకు ప్రయోజనం కలిగిస్తున్నాయి.

'ఆజాది కా అమృత్ మహోత్సవం'లో భాగంగా 2000 గ్రామస్థాయి అవగాహన శిబిరాల్ని నిర్వహించిన పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ

న్యూఢిల్లీ, ఆగష్టు 28:'ఆజాది కా అమృత్ మహోత్సవం'లో భాగంగా కేంద్ర పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ ఉమ్మడి సేవా కేంద్రం నెట్‌వర్క్ ద్వారా డిపార్ట్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. దేశవ్యాప్తంగా 2000 గ్రామ స్థాయి శిబిరాలు జరిగాయి. ఆయా పథకాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటుగా సీఎస్‌సీ ద్వారా పథకం పోర్టల్ ద్వారా ఎలా దరఖాస్తు చేసుకోవాలో.. హాజరైన వారికి పూర్తి సమాచారం అందించబడింది. కేంద్ర మత్స్య, పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ పరశోత్తం రూపాల శిబిరాల ద్వారా అనుసంధానించబడిన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఇటీవల కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం ప్రకారం జాతీయ పశుసంబంధ మిషన్, రాష్ట్రీయ గోకుల్‌మిషన్ పథకాలు ఇకపైన పశు పెంపకందారుల్ని పారిశ్రామికవేత్తలుగా మరియు పశుగ్రాస వ్యవస్థాపకులుగా తీర్చి దిద్దే అంశాలను కలిగి ఉన్నాయని తెలియజేశారు. జాతీయ పశు మిషన్ (ఎన్ఎల్ఎం) గ్రామీణ పారిశ్రామికవేత్తలను సృష్టించడంలో మరియు పశువులు, పాడి, పౌల్ట్రీ, గొర్రెలు, మేకలు, పందులు, ఫీడ్ మరియు పశుగ్రాస రంగంలో నిరుద్యోగ యువతకు, పశుసంవర్ధక రైతులకు మెరుగైన జీవనోపాధి అవకాశాలను కల్పించి ఆత్మనిర్భర్ భారత్ దిశగా మనదేశం అడుగులు వేసేలా ఎంతో సహాయప డుతుంది. అవగాహన కార్యక్రమంలో భాగంగా మంత్రి మాట్లాడుతూ ఈ పథకాల్లో గ్రామీణ పౌల్ట్రీ, గొర్రెలు, మేకలు మరియు పందుల పెంపకంతో పాటు ఫీడ్ మరియు పశుగ్రాస అభివృద్ధితో సహా వ్యవస్థాపకత అభివృద్ధి మరియు జాతి మెరుగుదలపై పదునైన దృష్టిని తీసుకువస్తుందని పేర్కొన్నారు. ఈ గ్రామీణ పౌల్ట్రీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో భాగం 1.5 లక్షల మంది రైతులకు ప్రత్యక్షంగా ఉపాధిని కల్పిస్తుంది. 2 లక్షల మంది రైతులు నేరుగా గొర్రెలు మేకలు మరియు పౌల్ట్రీ అభివృద్ధి ద్వారా ప్రయోజనం పొందుతారు. 3.5 లక్షల మంది రైతులకు లబ్ది చేకూర్చే రిస్క్ మేనేజ్‌మెంట్ కింద 7.25 లక్షల అధిక దిగుబడినిచ్చే జంతువులు కవర్ చేయబడతాయి. పశు గ్రాస వ్యవస్థాపకుల ద్వారా దేశంలో పశు గ్రాసం మరియు పశుగ్రాసం విత్తనాల లభ్యత అనేక రెట్లు పెరుగుతుందన్నారు. ఈ సభలో ప్రసంగించిన మత్స్య, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎల్. మురుగన్ మాట్లాడుతూ ఆజాది కా అమృత్ మహోత్సవం భారతదేశ ప్రజలకు అంకితం అని అన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ మెరుగైన ఉత్పత్తికి సహాయపడటమే కాకుండా రైతుల ఆదాయాన్ని పెంచడంలో కూడా సహాయపడుతుందని అన్నారు.

బండి సంజయ్ "ప్రజా సంగ్రామ పాదయాత్ర"

హైదరాబాద్ , ఆగష్టు 28:తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ "ప్రజా సంగ్రామ పాదయాత్ర" ప్రారంభమైంది. ఉదయం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఆయన.. ప్రత్యేక పూజలు చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జ్ తరుణ్‌ఛుగ్, బీజేపీ నేతలు డీకే అరుణ, విజయశాంతి, అరుణ్‌సింగ్, లక్ష్మణ్‌తో కలిసి బండి సంజయ్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి తన యాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రలో బీజేపీ ప్రముఖులు పాల్గొంటున్నారు. పాదయాత్రకు సంబంధించి ఇప్పటికే భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసిన కమల సైన్యం.. మొదటి 10 రోజుల షెడ్యూల్‌ను ప్రకటించారు. మొత్తం నాలుగు విడతల్లో ఈ యాత్ర జరుగనుండగా.. మొదటి విడత యాత్ర అక్టోబర్ 2న హుజూరాబాద్‌లో ముగించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

తొలిరోజు 10కిలో మీటర్ల మేర పాదయాత్ర సాగనుంది. చార్మినార్ దగ్గర మొదలై.. మదీన, అప్జల్ గంజ్, బేగంబజార్, మెజాంజాహీ మార్కెట్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, నాంపల్లి, అసెంబ్లీ, లక్డీకపూల్, మాసబ్ ట్యాంక్ మీదుగా.. మెహిదీపట్నం వరకు మెదటి రోజు బండి సంజయ్ పాదయాత్ర చేయనున్నారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో మధ్యాహ్నం భోజనం చేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి యాత్రగా బయల్దేరి.. మెహిదీపట్నం చేరుకోనున్నారు. రాత్రికి పుల్లారెడ్డి ఫార్మసీ కాలేజీలో బస చేస్తారు.

పాదయాత్ర విజయవంతం కోసం బీజేపీ రాష్ట్ర నాయకత్వం 29 కమిటీలను నియమించింది. యాత్ర ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు బండి సంజయ్ వెంట ఈ కమిటీ సభ్యులు ఉండనున్నారు. పాదయాత్ర రూట్ మ్యాప్ తో పాటు భోజన నదుపాయాలు, బస ఏర్పాట్లు చూసుకోనున్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ, అవినీతి, కుటుంబ పాలన విముక్తికై పాదయాత్ర చేపడుతున్నట్టు ఇప్పటికే బండి సంజయ్ ప్రకటించారు. గత ఏడేళ్లలో కేసీఆర్ సర్కార్ తెలంగాణ ప్రజలకు చేసిందేమీలేదని, వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పేలా.. ప్రజలను ఏకం చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. కాగా, ఈ పాదయాత్రలో జాతీయ నేతలు, కేంద్రమంత్రులు, ఎంపీలు, ఇతర రాష్ట్రాల బీజేపీ ప్రముఖులు కూడా పాల్గొననున్నారు. పాదయాత్రలో పాల్గొనేందుకు వచ్చేవారికోసం రిజిస్ట్రేషన్ పద్ధతిని తీసుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేక కాల్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేశారు.

శాలిగౌరారంలో రైతు వేదిక, గోదాము ప్రారంభించిన మంత్రులు

నల్లగొండ, ఆగష్టు 28:: రైతు వేదిక (ఖీజీతిబిబీ ఎవటతినజీ) ప్రారంభం సహా వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలానికి వచ్చిన మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, గుంటకండ్ల జగదీష్ రెడ్డిలకు మండల నాయకులు, స్థానికులు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. మంత్రులతోపాటు ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు, ప్రజలు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను ఎడ్ల బండి ఎక్కించి ఊరేగించారు.

అనంతరం శాలిగౌరారం మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గోదామును, 22 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన రైతు వేదికను మంత్రులు ప్రారంభించారు. అనంతరం మార్కెట్ యార్డులో స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అధ్యక్షతన మండల ప్రజలతో సభ నిర్వహించారు. ఈ సభలో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే ప్రసంగించారు.

కాషాయ పార్టీ ఆదాయం 50 శాతం ఎగబాకింది..మరి మీ సంగతేంటి : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, ఆగష్టు 28: ఎలక్టోరల్ బాండ్ల ద్వారా విరాళాల వెల్లువతో 2019-20లో బీజేపీ ఆదాయం 50 శాతం పెరిగిందని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) నివేదిక ఆధారంగా కాషాయ పార్టీపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చురకలు వేశారు.

2019-20లో బీజేపీ ఆదాయం 50 శాతం పెరిగిందనే వార్తా కథనాన్ని ట్విటర్‌లో రాహుల్ షేర్ చేస్తూ బీజేపీ రాబడి 50 శాతం పెరిగింది మరి మీ ఆదాయం సంగతేంటి..? అని రాహుల్ ట్వీట్ చేశారు.

2018-19, 2019-20 మధ్య బీజేపీ ఆదాయం రూ 2410 కోట్ల నుంచి రూ 3623 కోట్లకు పెరిగిందని, ఈ వ్యవధిలో కాషాయ పార్టీ రాబడి ఏకంగా 50.34 శాతం వృద్ధి చెందిందని ఏడీఆర్ నివేదిక శుక్రవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇక ఇదే సమయంలో కాంగ్రెస్ ఆదాయం రూ 918 కోట్ల నుంచి రూ 682 కోట్లకు పడిపోయిందని ఏడీఆర్ పేర్కొంది. ఇక ఎన్సీపీ ఆదాయం అత్యధికంగా 68.77 శాతం పెరగడం గమనార్హం. 2018-19లో ఎన్సీపీ ఆదాయం రూ 50.7 కోట్లుగా నమోదవగా 2019-20లో అది రూ 85.5 కోట్లకు ఎగిసింది.

రాజ్‌కోట్‌లో సోదాలు నిర్వహించిన ఆదాయపు పన్ను శాఖ

న్యూఢిల్లీ, ఆగష్టు 28:రాజ్‌కోట్ నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న ఒక గ్రూప్ పై ఆదాయపు పన్ను శాఖ 24.08.2021న సెర్చ్ అండ్ సీజర్ (సోదాలు, స్వాధీనం) ఆపరేషన్‌ను నిర్వహించింది. ఈ గ్రూపు గుజరాత్‌లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నిర్మాణండ అభివృద్ధి సంస్థలలో ఒకటి. రాజ్‌కోట్, ఆ పరిసర ప్రాంతాలలో రియల్ ఎస్టేట్, నిర్మాణం, భూ వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఈ ఆపరేషన్ సందర్భంగా సంస్థకు చెందిన 40కి పైగా ఆవరణలలో సోదాలు నిర్వహించారు.

ఈ సెర్చ్ అండ్ సీజర్ ఆపరేషన్ సందర్భంగా గ్రూపుకు లెక్కల్లోకి రాని లావాదేవీలలో జోక్యం ఉందని రుజువు చేసే అనేక పత్రాలు, విడి షీట్లు, డిజిటల్ సాక్ష్యాలు తదితరాలను శాఖ స్వాధీనం చేసుకుంది. నిత్యం ఉపయోగించే అకౌంట్ పుస్తకాల ఆవల జరిగిన లావాదేవీలు, లెక్కల్లోకి రాని నగదు ఖర్చులు, అందుకున్న నగదు అడ్వాన్సులు, నగదు రూపంలో చెల్లించిన వడ్డీలకు సంబంధించి తగిన ఆధారాలు లభ్యం అయ్యాయి. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులలో భాగంగా, ఫ్లాట్లకు, షాపులు, భూమికి సంబంధించిన ఒప్పందాలలో నగదు రూపంలో చెల్లింపులకు ఆధారాలు లభించాయి. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి మొత్తం రూ. 350 కోట్ల మేరకు నగదు రసీదులు, ధృవీకృత ఆధారాలతో వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా, సుమారు రూ. 154 కోట్ల విలువైన భూమి కొనుగోలుకు సంబంధించి రుజువులు కనుగొన్నారు. ఇందులో రూ. 144 కోట్లను నగదు రూపంలో చెల్లించారు.

మొత్తం మీద ఈ సెర్చ్ అండ్ సీజర్ ఆపరేషన్‌లో రూ. 300 కోట్లకు పైగా ఆదాయాన్ని దాచి ఉంచిన విషయం వెల్లడైంది. ఈ వ్యవహారం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది, ఇంకా కొనసాగి ఉండేది. వివిధ ఆవరణల నుంచి రూ. 6.40 కోట్ల నగదు, రూ.1.70 కోట్ల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అదనంగా, రూ. 4 కోట్ల మేరకు ప్రామిసరీ నోట్లను కనుగొని, స్వాధీనం చేసుకున్నారు. సోదాలలో 25 లాకర్లను కనుగొని, వాటిని స్తంభింపచేశారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి.

న్యూఢిల్లీలో జరిగిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన - కేంద్ర అజయ్ కుమార్ మిశ్రా

న్యూఢిల్లీ, ఆగష్టు 28:"భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75వ సంవత్సరంలో, దేశం ఆజాదీ-కా-అమృత్-మహోత్సవ్ జరుపుకుంటోంది; స్వాతంత్ర్య పోరాటంలో పూర్తి అంకితభావంతో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధుల అమూల్యమైన కృషిని దేశం ఎన్నటికీ మర్చిపోదు"

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా ఆదేశాల మేరకు, స్వాతంత్ర్య సమరయోధుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న - కేంద్ర ప్రభుత్వం

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల కమిటీ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ కుమార్ మిశ్రా అధ్యక్షత వహించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశానికి హాజరైన స్వాతంత్ర్య సమరయోధులను శ్రీ అజయ్ కుమార్ మిశ్రా సన్మానించారు.

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, శ్రీ అజయ్ కుమార్ మిశ్రా, ప్రారంభోపన్యాసం చేస్తూ, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75వ సంవత్సరంలో దేశం 'ఆజాదీ-కా-అమృత్-మహోత్సవ్' జరుపుకుంటోందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పూర్తి అంకితభావంతో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధుల అమూల్యమైన కృషిని దేశం ఎన్నటికీ మర్చిపోదని, ఆయ

ఒకటిన అన్ని పాఠశాలలు ప్రారంభించాలి : మంత్రి సత్యవతి రాథోడ్

న్యూఢిల్లీ, ఆగష్టు 28: వచ్చే నెల ఒకటి నుంచి మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్న 1,207 పాఠశాలలన్ని ప్రారంభించాలని.. ప్రతి టీచర్ విధులకు హాజరుకావాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు.

పాఠశాలల పునః ప్రారంభంపై ఆమె కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1న పాఠశాలలు ప్రారంభంకాకుంటే.. విధులకు హాజరుకాని టీచర్లు ఉన్నట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడుల పునః ప్రారంభానికి ఎక్కువ రోజులు లేనందున రెండు సెలవు దినాల్లో ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు విధుల్లో ఉండాలన్నారు.

విద్యాలయాల్లో గ్రౌండ్స్‌ను లెవలింగ్ చేయాలని సూచించారు. జిల్లాకు సంబంధించి పాఠశాలల పునః ప్రారంభానికి అధికారులందరికీ చెక్ లిస్ట్ ఇప్పటికే ఇచ్చామని, ఖచ్చితంగా అమలు జరుగాలన్నారు. సీజనల్ వ్యాధులు, కరోనా ఉన్నందున తల్లిదండ్రులు పిల్లల పట్ల ఆందోళన ఉందన్నారు.

అదే సమయంలో గురుకులాల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే ప్రత్యక్ష తరగతులు ప్రారంభించాలని కోరుతున్నారన్నారు.

గురుకులాలు, విద్యాసంస్థల పట్ల తల్లిదండ్రులు నమ్మి పిల్లలను పంపుతున్నారని.. అందరం జాగ్రత్తగా ఉండాలన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ గురుకులాల్లో వైద్యులను పెట్టి, పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు.

పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఒకటిన అంగన్‌వాడీ కేంద్రాలు సైతం ప్రారంభిస్తున్నామన్నారు. జిల్లా అధికారులంతా తిరిగి ఏర్పాట్లు పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, దీనిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తే పిల్లలు, తల్లిదండ్రులకు మేలు జరుగుతుందన్నారు. పాఠశాలలు ప్రారంభం కాగానే పిల్లలకు పాఠాల భయం లేకుండా ఆహ్లాదకర వాతావరణం కల్పించాలన్నారు. ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ కార్యాలయ పనులను మంత్రి సందర్శించారు. రెండు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ సందర్శించారు.

కాంగ్రెస్‌లో హైకమాండ్‌దే తుది నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగష్టు 28:కాంగ్రెస్ పార్టీలో హైకమాండ్‌దే తుది నిర్ణయమని, పంజాబ్‌లో పార్టీ ఇన్‌చార్జిగా పార్టీ ఎప్పటివరకు కొనసాగమంటే అప్పటివరకు కొనసాగుతానని ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి, పంజాబ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి హరీష్ రావత్ చెప్పారు. పంజాబ్‌లో ముఖ్యమంత్రి అమరీందర్‌సింగ్, పీసీసీ అధ్యక్షుడు నవజ్యోత్ సింగ్ మధ్య వివాదం నేపథ్యంలో ఆ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా కొనసాగుతారా..? లేక తప్పుకుంటారా..? అని మీడియా ప్రశ్నించడంతో రావత్ పై విధంగా స్పందించారు.

అంతేగాక, మరో ఒకటి రెండు రోజుల్లో తాను పంజాబ్‌కు వెళ్తున్నానని, అక్కడ అమరీందర్‌సింగ్‌ను, సిద్ధూను కలిసి మాట్లాడుతానని హరీష్ రావత్ చెప్పారు. పంజాబ్ కాంగ్రెస్ పార్టీలో అమరీందర్, సిద్ధూ వివాదంపై మాట్లాడేందుకు హరీష్ రావత్ ఈ ఉదయం ఢిల్లీలోని రాహుల్ గాంధీ నివాసానికి వచ్చారు. రాహుల్‌తో మాట్లాడి బయటికి రాగానే మీడియా ప్రతినిధులు ఆయనను చుట్టుముట్టారు. రాహుల్‌తో భేటీ గురించి ప్రశ్నించగా.. పంజాబ్ పరిస్థితిపైనే చర్చించామని అంతకుమించి ఇంకేమీ లేదని చెప్పారు.

అగ్రి చట్టాలకు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

చెన్నై, ఆగష్టు 28: కేంద్రం తీసుకొచ్చిన కొత్త మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాలంటూ తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేసింది. శనివారం సభ కొలువుదీరగానే తొలుత అగ్రి చట్టాలకు వ్యతిరేకంగా తీర్మానాన్ని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. స్టాలిన్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, అన్నాడీఎంకే సభ నుంచి వాకౌట్ చేశాయి.

తీర్మానం ప్రవేశపెట్టిన అనంతరం ఎంకే స్టాలిన్ మాట్లాడారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టాలు రైతుల హక్కులకు విరుద్ధంగా ఉన్నాయని, రాష్ట్రాలను సంప్రదించకుండానే కేంద్రం వాటిని ఏకపక్షంగా ఆమోదించిందని అన్నారు. ఈ మూడు చట్టాలు దేశంలో వ్యవసాయ వృద్ధికి లేదా రైతులకు సహాయపడవని చెప్పారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి రాకుండా నిరోధించాలంటే ముందుగా ఈ చట్టాలను రద్దు చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు.

తమిళనాడు చరిత్రలో మొట్టమొదటిసారిగా వ్యవసాయ రంగం, రైతుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను తన ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ముఖ్యమంత్రి స్టాలిన్ చెప్పారు. రైతులు చేస్తున్న శాంతియుత ఆందోళనలకు మద్దతుగా ఈ తీర్మానం చేస్తున్నట్లు స్టాలిన్ ప్రకటించారు. అదేవిధంగా, గత ఏడాదిగా ఆందోళన చేస్తున్న రైతులపై దాఖలైన అన్ని రకాల కేసులను ఉపసంహరించుకోవాలని తీర్మానంలో పేర్కొన్నారు.

తమిళనాడు ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెట్టగానే బీజేపీ, ఏఐఏడీఎంకే సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం ఏఐఏడీఎంకే డిప్యూటీ లీడర్ పన్నీర్‌సెల్వం మీడియాతో మాట్లాడుతూ.. వ్యవసాయ చట్టాల్లోని చెడును చెప్పిన ముఖ్యమంత్రి స్టాలిన్.. వాటిలోని మంచి అంశాలను కూడా చెప్తే సంతోషించేవారమన్నారు. కాగా, ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకే తీర్మానం తీసుకొచ్చామని డీఎంకే సభ్యులు చెప్పారు.

కృష్ణా బోర్డు చైర్మన్‌కు ఈఎన్‌సీ మురళీధర్ లేఖ

హైదరాబాద్ , ఆగష్టు 28: కృష్ణా నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌కు తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ శనివారం లేఖ రాశారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం శ్రీశైలం జల విద్యుత్ కేంద్రమేనని స్పష్టం చేశారు. హంద్రీనీవా నుంచి కృష్ణా జలాలు ఏపీ వాడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది నుంచి బేసిన్ ఆవలకు నీటి మళ్లింపును ట్రిబ్యునల్ అనుమతించలేదని లేఖలో పేర్కొన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు నుంచి బేసిన్ ఆవలికి నీటి తరలింపుతో బేసిన్‌లో తెలంగాణ ప్రాజెక్టులు నష్టపోతాయన్నారు. నది ఒడ్డున ఉన్న తెలంగాణ ప్రాంతాలను కాదని.. 700 కిలోమీటర్ల దూరంలో నీటిని తరలించడం అన్యాయమన్నారు.

ట్రిజేష్ ట్రిబ్యునల్ తుంగభద్ర హై లెవెల్ కెనాల్ తదితర ప్రాజెక్టులకు బేసిన్ ఆవలికి మళ్లిస్తాయని.. కాబట్టి కేటాయింపులు చేయడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం హెచ్ఎన్‌ప్రాజెక్టు ద్వారా టీబీహెచ్‌సీఎల్ ప్రాజెక్టు కంటే ఆవలకు తీసుకుని వెళ్లడం ట్రిబ్యునల్ తీర్పుకు వ్యతిరేకమన్నారు. మిగులజలాలపై బేసిన్ ఆవలకు తీసుకెళ్లే హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఉంటే.. ఇప్పుడు హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టును 3850 క్యూసెక్కుల నుంచి 6,300 క్యూసెక్కులకు పెంచడం అక్రమమన్నారు.

దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ : మంత్రి జగదీశ్‌రెడ్డి



యాదాద్రి భువనగిరి, ఆగష్టు 28: : దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందిందని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో కలిసి శనివారం ఆయన తుంగతుర్తి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి హాజరయ్యారు.

సమైక్య రాష్ట్రంలో విధ్వంసానికి గురైన వ్యవసాయరంగానికి పూర్వవైభవం తీసుకొచ్చి, తెలంగాణను దేశ భాండాగారంగా మలచిన మహానుభావుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. ఉద్యమ సమయంలో వెకిలి మాటలు మాట్లాడిన వారంతా ఆశ్చర్యపోయేలా సుభిక్షమైన పాలన సాగిస్తూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నారన్నారు. నేడు తెలంగాణలో ఆకలి అన్నదే లేదని, ఆత్మహత్యలు లేని తెలంగాణ మన కళ్ల ముందు సాక్షాత్కారం అయ్యిందని జగదీష్‌రెడ్డి అన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నేతలపై మంత్రి నిరంజన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. సస్యశ్యామలమైన తెలంగాణలో అలజడులు సృష్టించేందుకు కొన్ని శక్తులు యాత్రల పేరుతో బయలుదేరాయని ఆరోపించారు. వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచి ప్రజలను దోచుకొని తింటున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజలకు ఏ ముఖం పెట్టుకొని యాత్రలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. 'సంగ్రామం ఎవరి మీదో చెప్పాలి. సంతోషంగా ఉన్న రైతుల మీదనా.. ప్రజల మీదనా చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

భయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, విభజనచట్టంలోని అంశాలను నెరవేర్చేలా కేంద్రంపై సంగ్రామం చేయాలని బండి సంజయ్‌కి సూచించారు. సుభిక్షంగా ఉన్న తెలంగాణను చూసి ఓర్వలేక చేస్తున్న యాత్రలను ప్రజలు పట్టించుకోరన్నారు. ఇక సిగ్గు, శరం లేని తెలంగాణ ద్రోహి చంద్రబాబు, తెలంగాణలో ప్రజలకు ముఖం చూపెట్టలేక ఆయన తొత్తు అయిన రేవంత్ రెడ్డిని ఇక్కడ పెట్టి రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అభివృద్ధి నిరోధకులైన కాంగ్రెస్, బీజేపీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండకపోతే తెలంగాణ ప్రజలు మళ్లీ నానా అవస్థలు పడే ప్రమాదం ఉందని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో ఎంపీ లింగయ్య యాదవ్, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం - ఎమ్మెల్యే రమేశ్ బాబు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు అన్నారు.

పేదలకు సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు శనివారం వేములవాడ పట్టణం లోని సంగీత నిలయంలో 9మంది లబ్దిదారులకు దాదాపు రూ. 3లక్షల 98 వేల రూపాయల చెక్కులను శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు అండగా అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న వారికి ఆర్థికంగా ఆదుకోవాలని ముఖ్యమంత్రి సహాయనిది నుండి దాదాపు 3లక్షల 98 రూపాయలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి , వైస్ చైర్మన్ మధు రాజేందర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాండ్లు కౌన్సిలర్లు, నరాల శేఖర్,జయ సలీం ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు తదితరులు పాల్గొన్నారు.

బండి పాదయాత్ర ఎందుకు? : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, ఆగష్టు 28:కేంద్రంలో అధికారంలోకి రాక ముందు బీజేపీ నేతలు ఎన్నో హామీలు ఇచ్చారని.. ఇప్పుడు వాటి ఊసెత్తడం లేదని.. అధికారంలో ఉండి పాదయాత్రలు చేపట్టడం విడ్డూరంగా ఉందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. దివంగత బీజేపీ నేత పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామన్నారని గుర్తు చేశారు.

బండి సంజయ్ ఎందుకు పాదయాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, అన్నీ ప్రైవేటు చేస్తున్నామని చెప్పేందుకు పాదయాత్ర చేపడుతున్నారా? అని విమర్శించారు.

నాయకులు మాట్లాడితే యువత, మేధావులకు ఆదర్శంగా ఉండాలని, వారంతా రాజకీయాల్లోకి రావాలని అనుకోవాలని.. కానీ ఆ నేతలు మాట్లాడే భాష విని విన్మయానికి గురవుతున్నారన్నారు. ఎన్నికలకు ఇంకా రెండేళ్లు గడువు ఉన్నా ఇప్పటి నుంచే విషం చిమ్మడం తగదన్నారు. సీఎం కేసీఆర్‌పై చేస్తున్న వ్యాఖ్యలు సరికాదన్నారు. తాము పిలుపునిస్తే బీజేపీ నేతలు తట్టుకోలేరని, వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. తమ దృష్టి పేదల సేవ, రైతాంగ అభివృద్ధి అని స్పష్టం చేశారు. మహారాష్ట్రలో కేంద్రమంత్రిని అరెస్ట్ చేశారని, తమకు చేతకాక కాదని.. కానీ చిల్లర మల్లర వాళ్లను పట్టించుకోమన్నారు. పాదయాత్రలో గ్రామాల్లోని ప్రజలను 70 ఏళ్లలో జరిగిందేమిటీ? ఏడేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో తెలుసుకోవాలని హితవు పలికారు.

సీఎంను ప్రజాప్రతినిధులు గౌరవించే తీరు ఇదేనా అని ప్రశ్నించారు. మీరు మాట్లాడే భాష ఏంటీ?.. ప్రజలు మీకు ఎదురుతిరిగి పాతాళానికి తొక్కేస్తారన్నారు. విమర్శలు విధానపరంగా ఉండాలన్నారు. ఇప్పుడు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అక్రమం అంటున్నారు.. మరి జాతీయ పార్టీలు చేస్తున్నాయన్నారు. అప్పట్లో ఏపీ సుభిక్షంగా ఉండాలని హారతులు పట్టిన వారు ఇప్పుడైనా మన రాష్ట్రం అభివృద్ధి గురించి పాటుపడాలని హితవు పలికారు. పనిచేయండి.. ప్రజల్లో అభిమానం పొందండి.. రాజకీయాలను దిగజార్చొద్దంటూ సూచించారు. ఓపికకు హద్దులుంటాయన్న సంగతి మరచిపోవద్దని.. తెలంగాణ అభివృద్ధిని డజన్ మంది కేంద్రమంత్రులు మెచ్చుకున్నారని గుర్తు చేశారు.

వికలాంగుల హక్కుల పోరాట సమితి 14వ వార్షికోత్సవం

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో ని తిప్పాపూర్ బస్టాండు సమీపంలో శనివారం రోజున మద్యాహ్నం (ఎంఆర్ పి ఎస్)మాదిగరిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు గుండా థామస్ నాయకత్వం లో వికలాంగుల హక్కుల పోరాట సమితి పద్నాలుగ వ.వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు .వికలాంగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశ సామాజిక, ఆత్మగౌరవ పోరాటాలతో మహాజనుల అభివృద్ధికై చట్టాలను సాధించిన అభినవ అంబేద్కర్ అని,వికలాంగుల ఆత్మ గౌరవం హక్కులు రాజ్యాధికారం లక్ష్యంగా అని వీహెచ్ పిసీ ను స్థాపించి 200 రూపాయల పెన్షన్ 3016 రూపాయల వరకు. సకల వికలాంగులు వివాహం చేసుకుంటే 10 లక్షలు ఆర్థిక సహాయం అన్ని కులాలలో ఉన్న వికలాంగులకు 3 ఎకరాల మాగాని భూమి, మెట్టు భూమి, 5 ఎకరాల భూమిని పంపిణీ చేయాలని ప్రభుత్వంతో పోరాడి సాధించిపెట్టిన ఘనత మందకృష్ణ మాదిగదక్కుతుంది అన్నారు .ఈ కార్యక్రమంలో వికలాంగులు పరుశరాములు సుగుణ యేసుథేరా ఎం షరీఫ్ రవీందర్ రాజు పురుషోత్తం రావు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి కానాపురం లక్ష్మణ్ జాతీయ నాయకులు అవును ప్రభాకర్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ జిల్లా నాయకులు బొల్లారం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

ఖాధిమానే మిల్లత్ సేవలు అభినందనీయం..

-కంప్యూటర్ సెంటర్‌ను ప్రారంభించిన ముస్లిం జెఎసి జిల్లా అధ్యక్షుడు షేఖ్ అబూబకర్ ఖాలీద్

కరీంనగర్ ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): ఖాధిమానే మిల్లత్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు కరీంనగర్ నగరంలో వివిధ రంగాల్లో గొప్పగా సేవలు అందిస్తోందని, ఖాధిమానే మిల్లత్ సేవలు అభినందనీయమని ముస్లిం జెఎసి జిల్లా అధ్యక్షుడు షేఖ్ అబూబకర్ ఖాలీద్ అన్నారు. శుక్రవారం రాత్రి నగరంలోని అస్లమీ మస్జిద్ వద్దన ఖాధిమానే మిల్లత్ కార్యాలయంలో నూతన కంప్యూటర్ సెక్షన్ ను అబూ బకర్ ఖాలీద్ ప్రారంభించారు.

మైనార్టీ కళాశాలలో చేరికకై ప్రచారం

కరీంనగర్ ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): మైనార్టీ బాలుర-2 కళాశాలలో సిఈసి, ఎంఇసి గ్రూపుల్లో ముస్లిం విద్యార్థులను చేర్పించుటకై ఇరుకుళ్ల స్కూల్ అధ్యాపకులు నగరంలోని 47వ డివిజన్ లో శనివారం డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ మహమ్మద్ శర్ఫుద్దీన్ ను కలిసి విద్యార్థులు మైనార్టీ కళాశాలలో చేరేట్లు సహకారాన్ని అందించాలని కోరారు. అన్ని మస్జిద్ లలో కళాశాలలో చేరేట్లు ఏలాన్ చేయిస్తానని శర్ఫుద్దీన్ చెప్పారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపకులు అశ్విని, జువేరియా జాస్మిన్, తిరుమల తదితరులు ఉన్నారు.

బ్లాక్ మెయిల్ పనులు మానుకో-రేవంత్‌కు మల్లారెడ్డి కౌంటర్

హైదరాబాద్ , ఆగష్టు 28:టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మంత్రి మల్లారెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఢీ అంటే ఢీ అనేలా ఇద్దరు పరస్పరం సవాళ్లు విసురుకుంటున్నారు. తాజాగా మంత్రి మల్లారెడ్డి రేవంత్‌రెడ్డిపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తనను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని, తాను విసిరిన సవాల్‌కు రేవంత్ రెడ్డి తుస్సుమన్నాడని ఎద్దేవా చేశారు. ఏవో కాగితాలు తీసుకొచ్చి తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలతో తన ఇమేజ్ ను డ్యామేజ్ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తన సవాల్ ను రేవంత్ రెడ్డి స్వీకరించలేదని విమర్శించారు. తాను ఎంపీగా ఉన్నప్పటినుంచి రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మల్లారెడ్డి ఆరోపించారు. టీడీపీ మల్కాజ్‌గిరి సీటు రేవంత్‌కు కాకుండా తనకు ఇచ్చినందుకు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారన్నారు. బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అప్పుడే టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు రేవంత్ రెడ్డి తనను ఇబ్బంది పెడుతూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2012లో వైద్య కళాశాలను ప్రారంభించినట్లు మల్లారెడ్డి వివరించారు. బాలికల కోసం ప్రత్యేకంగా మహిళా కళాశాలను స్థాపించామని, వసతి గృహాల్లో దాదాపు 7వేల మంది అమ్మాయిలు ఉంటున్నారన్నారు. ఏవో కాగితాలు తీసుకొచ్చి తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

జవహర్ నగర్ లో తన కోడలు పేరు మీద 448 సర్వే నెంబర్ లో 350 గజాల భూమి ఉందని చెప్పిన మంత్రి మల్లారెడ్డి.. జవహర్ నగర్ లో పేద ప్రజలకు హాస్పిటల్ లేదన్నారు. అందుకే హాస్పిటల్ నిర్మించామని తెలిపారు. మెడికల్ కాలేజీ కోసం రోగులు అవసరమని.. స్థానికంగా ఉండే ప్రజలకు తమ మెడికల్ కాలేజీ ద్వారా వైద్యం అందిస్తున్నామని మల్లారెడ్డి తెలిపారు.

దొంగ పత్రాలు చూపెట్టి తనను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. జిరాక్స్ పేపర్లు తెచ్చి ఏదో చెప్తే సరిపోతుందా? అని మల్లారెడ్డి ప్రశ్నించారు. అన్ని అనుమతులతోనే ఆస్పత్రిని నిర్మించినట్లు మంత్రి స్పష్టం చేశారు. తన కళాశాలలు, ఆస్పత్రులుకు సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగానే ఉన్నాయని.. తన సంస్థలను ఉన్నతంగా నడుపుతున్నట్లు వివరించారు. తాను ఎంపీగా రూ.200 కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎంపీ అయ్యాక కూడా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటులో కూడా మల్లారెడ్డి విద్యా సంస్థల గురించి ప్రశ్నలు వేశారని.. తన విద్యా సంస్థల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని కేంద్రం లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పిందని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం ఆస్పత్రి కడితే ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. రేవంత్ ఎంపీ అయినా బ్లాక్‌మెయిల్ బుద్ధి పోలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి తన హోదాకి తగ్గట్టూ నడుచుకోవాలని మల్లారెడ్డి హెచ్చరించారు. తన కాలేజీలన్నీ మూయిస్తానని ఛాలెంజ్ చేస్తున్నాడన్న మల్లారెడ్డి? ఇప్పటి వరకు తాను విసిరన సవాల్ ను స్వీకరించలేదన్నారు. ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేయడం సరికాదని మంత్రి మల్లారెడ్డి హితవు పలికారు.

103 రోజులుగా ట్రస్ట్ ద్వారా నిత్యాన్న ప్రసాద వితరణ

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): మైవేములవాడ చారిటబుల్ ట్రస్టు తరపున ఆధ్వర్యంలో చేపడుతున్న నిత్యాన్నదాన కార్యక్రమాలు శనివారం నాటికి 103.వ రోజుకు చేరుకుంది. శనివారం అన్నదాన కార్యక్రమము లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు భాగంలో ఉన్న అన్నార్థులకు, యాచకులకు, భీమేశ్వరాలయం వద్ద మరియూ పార్కింగ్ స్థలంలో ఉన్న యాచకులకు, అన్నర్థులకు మొత్తం దాదాపు 70 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం 103రోజులుగా నిరంతరాయంగా నిర్వహించడం జరుగుతుంది. నిత్యాన్నదానం చేస్తున్న క్రమంలో శనివారం అన్నదాతలుగా నగుబోతు రవీందర్, రొక్కం నర్సింహారెడ్డి,వెన్నపూస శ్రీనివాసరెడ్డి (అనంతపూర్) దంపతులు మరియూ వారి కుటుంబ సభ్యులు. దాతలు అందించిన విరాళాలతో 365 రోజులు నిరంతరాయంగా నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. అన్నదానం మహాదానం. ఇట్టి కార్యక్రమంలో మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ , నాగుల చంద్రశేఖర్, తాళ్లపెల్లి ప్రశాంత్, భస్మాంగి బసవరాజు, ప్రతాప నటరాజు, కొప్పుల హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.